

AJ/9985411677

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20 మహబూబాబాద్

బుధవారం 2, ఆగస్టు 2017



కాన్పుల్లో.. నెం. 3

జిల్లా ప్రభుత్వాసుపత్రి చరిత్ర సృష్టించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకే మాసంలో 315 మంది గర్భిణులకు పురుడు పోసింది. అందులోనూ 75 మందికి కడుపు కోతల్లేకుండా సాధారణ ప్రసవం జరిగేలా చూడడం గమనార్హం. ప్రభుత్వం తీసుకున్న వైద్య విధాన నిర్ణయాలు, నిధుల కేటాయింపు, అధునాతన పరికరాల కొనుగోలు, కేసీఆర్ కిట్టు, అమ్మఒడి పథకం వంటివి గర్భిణులను జిల్లా ఆస్పత్రి గడప తొక్కేలా చేస్తున్నాయి. ఫలితంగా జూలై మాసంలో జిల్లా ఆస్పత్రిలో 315 ప్రసవాలు జరిగాయి. ఈ మాసంలో అత్యధిక కాన్పులు జరిగిన ఆస్పత్రిగా రాష్ట్రంలోనే 3వ స్థానంలో నిలవడం విశేషం. గర్భిణులే కాకుండా నిత్యం 800 నుంచి 1000మంది వరకు వివిధ పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి వస్తున్నారు. "వామ్మో నేను బోను సర్కారు దవాఖానకు" అంటూ జనం మెదళ్లలో నిండుకుపోయిన వ్యతిరేకత.. కొంత పల్చబడుతోంది. మెరుగైన ప్రభుత్వాసుపత్రి పనితీరును చూస్తున్న ప్రజలు భేష్..! అంటూ కితాబిస్తున్నారు.

- మహబూబాబాద్‌టౌన్

2

జిల్లా ఆస్పత్రిలో పెరుగుతున్న ప్రసవాలు

జూలైలో 315డెలివరీలతో రాష్ట్రంలో మూడోస్థానం..

ఇందులో 75 సాధారణ ప్రసవాలే..

ఫలిస్తున్న కేసీఆర్ కిట్ లక్ష్యం

మెరుగైన వైద్యసేవలూ కారణమే..



రక్షిత తాగునీరు అందించేందుకు కృషి

ఓహెచ్ఎస్ఆర్‌ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరులో ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు

2



ఓడీఎఫ్ లక్ష్యం
కను'మరుగు'

నత్తనడకన మరుగుదొడ్ల నిర్మాణం..

గడువు ముంచుకొస్తున్నా అధికారులను వదలని మొద్దునిద్ర

సకాలంలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తవడం కష్టమే..

బిల్లుల మంజూరు జాప్యంతో పలుచోట్ల అర్ధాంతరంగా నిలిచిన పనులు

సెంటర్‌స్ప్రెడ్‌లో..

ఇర్షాద్ మృతిపై
విచారణ ముమ్మరం

ఘటన స్థలాన్ని సందర్శించిన వరంగల్ ఈస్ట్‌జోన్ డీసీపీ ఇస్మాయిల్

ఘటన జరిగిన తీరును అంచనా వేయడానికే వచ్చినట్లు వెల్లడి

3

విద్యుత్ ఉద్యోగుల మహాధర్నా

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల విలీనంపై హైకోర్టులో కేసు వేయడంపై నిరసన

హన్మకొండలో రాస్తారోకో, ర్యాలీ

8

అనుమతుల్లేకుండానే ఎరువుల విక్రయాలు

వ్యాపారుల సమావేశంలో వెలుగులోకి నిజాలు

వెంటనే లైసెన్స్ తీసుకోకుంటే సరుకులు సీజ్

ఏడీఏ లక్ష్మీనారాయణ హెచ్చరికలు

కొత్తగూడ : ప్రభుత్వ అనుమతుల్లేకుండా ఎరువులు, పురుగు మందుల వ్యాపారాలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని సంబంధిత మంత్రి, ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్న వ్యాపారులు మాత్రం పెడ చెవిన పెడుతున్నారు. మండలంలో అనుమతులు లేకుండా అక్రమ వ్యాపారాలు చేస్తున్న విషయం మంగళవారం మండల కేంద్రంలో వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో వెలుగు చూసింది. సమావేశానికి హాజరైన వ్యాపారులను ఏడీఏ లక్ష్మీనారాయణ అందరికీ అనుమతులు ఉన్నాయా..? అని ప్రశ్నించారు. మండలంలో అనుమతుల్లేకుండా ఎరువులు, పురుగు మందుల వ్యాపారం చేస్తున్న 10 మందిని గుర్తించారు. వెంటనే లైసెన్స్‌లు తీసుకోకుంటే సరుకులను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని ఏడీఏ హెచ్చరించారు. వ్యాపారులు సంబంధిత రికార్డ్లను తప్పనిసరిగా రిజిష్టర్‌లో పొందుపరచుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలన్నారు. రైతులకు మండలంలోని సొసైటీ ద్వారా సేవలు పూర్తిగా అందుబాటులో ఉండాలన్నారు.

చట్టం ప్రకారం వ్యాపారం చేయాలి..

ప్రభుత్వం వ్యవసాయ శాఖకు పోలీస్‌శాఖను అనుసంధానం చేశారు. కావున వ్యాపారులు చట్టానికి లోబడి వ్యాపారం చేసుకోవాలని సూచించారు. బయోలు వాడటం వలన పంటలకు మేలు జరగదన్నారు. విక్రయించాలనుకుంటే ప్రభుత్వం అనుమతులు పొందిన బయోలనే విక్రయించాలన్నారు. సమావేశంలో మండల వ్యవసాయ అధికారి రాకేష్, ఏఈవో నాగరాణి, వ్యాపారులు పబ్బా శ్రీనివాస్, సురేష్, కొమురెల్లి, డిల్లీ మోహన్‌రావు, జనార్ధన్‌రెడ్డి, మోహన్, వెంకన్న, సారయ్య పాల్గొన్నారు.



కొత్తగూడలో వ్యాపారిని హెచ్చరిస్తున్న ఏడీఏ లక్ష్మీనారాయణ

కాన్పుల్లో.. నెం. 3


మహబూబాబాద్ టౌన్ : భయపడే స్థాయి నుంచి అభయం..ఆమోదయోగ్యమైన సేవలతో భేష్ అనిపించుకుంటోంది జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి.ఆస్పత్రి పాలన, వైద్య సేవలు గాడినపడుతున్నాయి. ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలకు నిదర్శనంగా కాన్పుల సంఖ్య పెరగడం విశేషం. ఈక్రమంలో జూలై మాసంలో ఆస్పత్రిలో 315కాన్పులు జరిగాయి. జూలై మాసం లో అత్యధికంగా కాన్పులు జరిగిన ప్రభుత్వాసుపత్రిగా రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కొన్ని చర్యలతో జిల్లా ఆస్పత్రిలో కొంతకాలంగా మెరుగైన వైద్యం అందుతోంది. రాష్ట్ర ప్రభుత్వ తీసుకున్న వైద్యావిధాన నిర్ణయాలు ప్రభుత్వాసుపత్రులకు మనుగడకు ఊతమిస్తున్నాయి. అందులో భాగంగానే ఈ సంవత్సరం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అమ్మఒడి, కేసీఆర్ కిట్టు పథకాలను గర్భిణులను, బాలింతలను ప్రభుత్వాసుపత్రుల గడప తొక్కేలా చేశాయి. ప్రైవేటు భారం నుంచి తప్పించడంతో పాటు బాలింతలకు ఆర్థికసాయం అందజేసే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్టు పథకం ఎంతగానో ఆదరణ పొందుతోంది. అలాగే తల్లీబిడ్డలను వాహనంలో సురంక్షితంగా ఇంటికి చేర్చుతుండటం వంటి సేవలు ఆకట్టుకుంటున్నాయి.కేసీఆర్ కిట్టు పథకంలో భాగంగా మగబిడ్డ పుడితే రూ.12 వేలు, ఆడ శిశువు జన్మిస్తే రూ.13 వేలు వారి బ్యాంక్ ఖాతాల్లో నాలుగు దఫాలుగా జమ చేయడంతో పాటు డెలివరి సమయంలో శిశువు, గర్భిణీలకు ఉపయోగపడే కేసీఆర్ కిట్టును అందజేస్తున్న విషయం విదితమే.

రాష్ట్రంలో మూడోస్థానం..


జిల్లా ఆస్పత్రిలో మెరుగైన సేవలు అందడంతో నిత్యం ఆస్పత్రికి వచ్చే గర్భిణుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఈక్రమంలోనే ప్రసవాల సంఖ్య కూడ ప్రతి నెల పెరుగుతూ వస్తోంది. తాజాగా జూలై మాసంలో స్థానిక జిల్లా ఆస్పత్రిలో 315 ప్రసవాలు జరిగి రాష్ట్రంలో తృతీయ స్థానంలో నిలిచింది.మార్చి నెలలో 167, ఏప్రిల్ 206, మే మాసంలో 247, జూన్ 242 ప్రసవాలు జరిగాయి. తాజాగా జూలైలో315 ప్రసవాలు జరిగాయి. ఈ మాసంలో అత్యధిక కాన్పులు జరిగిన ఆస్పత్రిగా మానుకోట రాష్ట్రంలోనే 3వ స్థానంలో నిలిచింది. ఇందులో 75 సాధారణ ప్రసవాలు కాగా 240 శస్త్రచికిత్సల ద్వారా ప్రసవాలు జరిగాయి. జిల్లా ఆస్పత్రి చరిత్రలోనే ఇంత పెద్దఎత్తులో జరగడం ఇదే ప్రథమం. మెరుగైన వైద్యచికితలు అందుతుండటంతో ప్రతీ రోజు సుమారు 800 నుంచి 1000 మంది రోగులు వైద్యం కోసం వస్తున్నారు.

ఫలిస్తున్న కలెక్టర్ చర్యలు..

స్వతహాగా డాక్టరయిన కలెక్టర్ ప్రీతిమీనా మొదటి నుంచి జిల్లా ఆస్పత్రిలోని వైద్య సేవలను మెరుగుపర్చేందుకు కృషి చేశారు. ఆమాటాకొస్తే జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వాసుపత్రుల పనితీరుపై ఆమె నిత్యం నిఘా ఉంచారు. ఆకస్మిక తనిఖీలతో హడలెత్తించారు. విధులను నిర్లక్ష్యం చేస్తూ అలక్ష్యంగా పనిచేస్తున్న ఆస్పత్రి సిబ్బందిని సస్పెన్షన్ చేశారు. అనేక మంది నోటీస్‌లు..మెమోలు జారీ చేశారు. ఈక్రమంలోనే జిల్లా ఆస్పత్రిపై ప్రధానంగా దృష్టిసారించారు. నిధుల మంజూరుకు కృషి చేశారు. తన సొంత నిధుల్లోంచి కూడా కొంత కేటాయింపులు చేశారు. ప్రభుత్వం నుంచి విడుదలైన నిధులతో అధునాతన పరికరాల కొనుగోలు జరుగుతోంది. ఐసీయూ నిర్మాణం జరుగుతోంది. కలెక్టర్ పర్యవేక్షణతో ఆస్పత్రిలో వైద్యసేవలు మెరుగయ్యాయనడంలో ఎలాంటి సందేహం లేదు.



కమిషనర్, కలెక్టర్ సూచనలతోనే..: డాక్టర్ భీంసాగర్



రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ కమిషనర్ వాకాటి కరుణ, కలెక్టర్ ప్రీతిమీనా సూచనలతో ముందుకు సాగుతూ మెరుగైన వైద్యసేవలందిస్తున్నాం. అంతేకాకుండా అధునాతనమైన వసతులు, పరికరాలు సమకూర్చడంతో డెలీవరీల సంఖ్య ప్రతీనెల పెరుగుతూ వస్తోంది. తాజాగా జూలై మాసంలో జిల్లా ఆస్పత్రిలో 315 ప్రసవాలు జరిగి రాష్ట్రంలోనే 3వ స్థానంలో నిలవడం ఆనందంగా ఉంది. మున్ముందు వారి సహకారంతో జిల్లా ఆస్పత్రిలో మరింత మెరుగైన సేవలందిస్తాం.

హరితహారంలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

- కలెక్టర్ ప్రీతిమీనా

మహబూబాబాద్ రూరల్ : హరితహారం కార్యక్రమంలో మానుకోట జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలిపేందుకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కలెక్టర్ ప్రీతిమీనా అన్నారు. మహబూబాబాద్ మండలం ఈదులపూసల్లి గ్రామ శివారు రేగడితండ ఫారెస్టు అడవిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రీతిమీనా మాట్లాడుతూ అంతరించి పోయిన అడవులను తిరిగి పునరుద్ధరించేందుకు ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందన్నారు. ఇందుకోసం ప్రతీఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. మొక్కలు నాటే కార్యక్రమంలో మానుకోట జిల్లాను రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలపాలని కోరారు. రేగడిగూడెం ఫారెస్టులో సుమారు 11వేల మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ వెంట డీఎఫ్‌వో కిష్టగౌడ్, జిల్లా హార్టికల్చర్ అధికారి సూర్యనారాయణ, డిప్యూటీ రేంజర్ రాజేందర్, సెక్షన్ ఆఫీసర్లు ఆదయ్య, నాగరాజు, బీట్ ఆఫీసర్లు, కృష్ణమూర్తి, చిట్టిబాబు, రాణి, వీరన్న, గ్రామ సర్పంచ్ వాంకుడోతు కమ్లీభావ్‌సింగ్, ఎఫ్ఏ శంకర్, ఉపాధికూలీ సిబ్బంది పాల్గొన్నారు.



మహబూబాబాద్ మండలం ఈదులపూసపల్లి శివారు రేగడితండా ఫారెస్టులో మొక్కలునాటి నీళ్లు పోస్తున్న కలెక్టర్ ప్రీతిమీనా

రక్షిత తాగునీరు అందించేందుకు కృషి

ఓహెచ్‌ఎస్‌ఆర్‌ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు : మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరికీ రక్షిత తాగునీటిని అందించడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. మంగళవారం పట్టణ కేంద్రంతో పాటు అమ్మాపురం, జీకే తండా, వెంకటాపురం గ్రామాల్లో మిషన్ భగీరథ పథకంలో భాగంగా ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ల ఏర్పాటు పనులకు ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.2.60కోట్లతో తొర్రూరు పట్టణ కేంద్రంలో ఎనిమిది చోట్ల ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకులు, పైపులైన్ల నిర్మాణం, రూ.84లక్షలతో అమ్మాపురంలో 2, జీకే తండాలో 1, కొత్తగూడెంలో 1 ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ల ఏర్పాటు రూ.61లక్షలతో వెంకటాపురం గ్రామంలో 1, తండాల్లో 3 ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ల ఏర్పాటు కొనసాగించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఎక్కువ మంది కలుషిత నీటిని తాగడం మూలంగా అనారోగ్యానికి గురవుతున్నారని సీఎం కేసీఆర్ గమనించి అన్ని గ్రామాల్లోని ప్రజలకు రక్షితమైన గోదావరి జలాలను శుద్ధి చేసి ప్రతీ గ్రామానికి ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకుల నిర్మాణం ద్వారా నిరంతరం తాగునీరు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతీ కుటుంబానికి వందలీటర్ల నీటిని ప్రతీ రోజు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ధరావత్ రాజేష్‌నాయక్, శీలం వెంకన్న, ఎం.రమేష్, ఎంపీపీ కర్నె సోమయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఎన్.కొమురయ్య, వైస్ ఎంపీపీ శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పాల కేంద్రం అభివృద్ధికి కృషి

పట్టణ కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రం అభివృద్ధికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. పాల కేంద్రం వద్ద రూ.5లక్షలతో నిర్మించే ప్రహరిగోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.20లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం పాల కేంద్రం ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో విజయ డైరీ డెవలప్‌మెంట్ చైర్మన్ లోక భూమారెడ్డి, డైరీ మేనేజర్ వెంకటనారాయణ, చైర్మన్ రాసాల సమ్మయ్య, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఇర్షాద్ మృతిపై విచారణ ముమ్మరం

● ఘటన స్థలాన్ని సందర్శించిన వరంగల్ ఈస్ట్‌జోన్ డీసీపీ ఇస్మాయిల్ ● సీన్ ఆఫ్ అఫెన్స్‌ను అంచనా వేయడానికే వచ్చినట్లు వెల్లడి



భీమునిపాదం గుట్టపై ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న డీసీపీ

గూడూరు రూరల్ : ఇర్షాద్ మృతిపై పోలీస్‌శాఖ విచారణను ముమ్మరం చేసింది. అందులో భాగంగానే మంగళవారం ఈస్ట్‌జోన్ డీసీపీ ఇస్మాయిల్ గూడూరు మండలం సీతానగరం శివారు భీముని పాదం జలపా తం గుట్టపైన సంఘటన స్థలాన్ని సందర్శించారు. అను మానాస్పద స్థితిలో మరణించిన ఇర్షాద్(12) మృతదేహం ఈ నెల 29న లభ్యమైన విషయం తెలిసిందే. వరంగల్ రూరల్ జిల్లా ఖానా పురం మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన షేక్ ఇర్షాద్ మృతిపై విచారణ జరిపేందుకు మంగళవారం వరంగ ల్ ఈస్ట్‌జోన్ డీసీపీ ఇస్మాయిల్, నర్సంపేట రూరల్ సీఐ బోనాల కిషన్, గూడూరు సీఐ రమేష్, ఖానాపురం ఎస్సై గురుస్వామిలు సంఘటనా స్థలిని పరిశీ లించారు. ఇర్షాద్ మృతి చెందిన ప్రదేశంతో పాటు గుట్టపై భాగంలో అనుమానం రేకెత్తించిన సమాధులను పరిశీలించారు.

గుర్తు తెలియని మృతదేహంగా భావించి న పోలీసులు ఈనెల 29న గుట్ట ప్రాంతంలో నే ఖననం చేశారు. ఈ విషయం తెలుసుకు న్న ఇర్షాద్ తల్లిదండ్రులు షేక్ రషీద్, ఇస్రత్, బంధువులు పోలీసులను ఆశ్రయించి తమ కుమారుడి మృతదేహమేనని తేల్చి చెప్పడం తో సోమవారం పూడ్చి పెట్టిన మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఇర్షాద్ మృతదేహాన్ని వెలికి తీసే సమయంలో సమీపంలో ఏదో పూడ్చి పెట్టినట్లుగా ఉందని పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పోలీసు అధికారు లు వాస్తవం తెలుసుకోవడానికి మరో మారు డీసీపీతో కలిసి పోలీసు అధికారులు సంఘట నా ప్రదేశాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, తానూ సీన్ ఆఫ్ అఫెన్స్ జరిగిన తీరును పరిశీలించి అంచనా వే యడానికి వచ్చానని తెలిపారు. విచా రణ పూర్తి బాధ్యత స్థానిక పోలీసులే చేపడతారని స్పష్టం చేశారు.

ఉపాధ్యాయురాలిపై స్వీపర్ భార్య దాడి

● రాంపురం స్కూల్‌లో ఘటన

మరిపెడ(చిన్నగూడూరు): గత కొంతకాలంగా రాంపురం ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల మధ్య జరుగుతున్న వివాదానికి తోడు మంగళవారం చోటు చేసుకున్న మరో ఘటన సంచలనం కలిగించింది. పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీదేవిపై అదే పాఠశాలలో కాంట్రాక్ట్ పద్ధతిన విధులు నిర్వర్తిసున్న పరుశరాములు భార్య మంజుల దాడి చేసిందని శ్రీదేవి పోలీసులకు ఫిర్యాదు చేసింది. విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో తనపై భార్యభర్తలు దాడి చేశారని శ్రీదేవి, పాఠశాల శుభ్రం చేస్తున్న క్రమంలో ఉపాధ్యాయురాలు తమపట్ల ఆసభ్యకరంగా తిట్టిందని పరస్పరం ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేసుకున్నారు. పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

విష జ్వరంతో వ్యక్తి మృతి

దంతాలపల్లి: మండలంలోని ఆగపేట శివారు రామవరంకు చెందిన కమ్మగాని హరీష్(24) విష జ్వరంతో మృతి చెందాడు. హరీష్ మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతుండడంతో స్థానికులు మంగళవారం దంతాలపల్లి ప్రైవేటు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. మృతుడికి తల్లి దండ్రులున్నారు.

డోర్నకల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

● అంతర్గత రోడ్ల నిర్మాణానికి రూ.23.50 కోట్లు మంజూరు
● ఎమ్మెల్యే రెడ్యానాయక్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట: డోర్నకల్ నియోజకవర్గంను అన్ని రంగాలల్లో అభివృద్ధి పథంలో నడిపించి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండల కేంద్రంలోని దేవస్థానం ఆవరణలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి రూ.23.50 కోట్లు ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుంచి మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులను ఒక్కో గ్రామానికి రూ.25 లక్షల చొప్పున కేటాయించడం జరుగుతుందన్నారు. వచ్చే దసరా పండుగ నుంచి పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అలాగే ఎన్ఆర్ ఈజీఎస్ నిధుల నుంచి మరో రూ.10 కోట్లు మంజూరు చేసి అంతర్గత రోడ్ల నిర్మాణానికి కేటాయిస్తామన్నారు. గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలతో పనులు చేయించే బాధ్యత అప్పగిస్తామన్నారు. నియోజకవర్గంను అన్ని రంగాలల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. రూ.120 కోట్లతో ఎస్సారెస్పీ కాల్వల పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయన్నారు. వచ్చే రబీ పంటలకు ఎస్సారెస్పీ జలాలను అందిస్తామన్నారు. ఆకేరు, పాలేరు, మున్నేరు వాగలపై రూ.80 కోట్లతో చెక్‌డ్యాంలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరిరెడ్డి, జడ్పీటీసీ ధర్మారపు వేణు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుంభం సుధీర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఫైదం దేవేందర్, కో ఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, మాజీ ఎంపీటీసీ మధుసూదన్‌రెడ్డి, మిరియాల వెంకన్న, గుజి వీరస్వామి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పద్మావతి ఎక్స్‌ప్రెస్‌లో 4 క్వింటాళ్ల బెల్లం పట్టివేత

గిర్మాజిపేట : ఒంగోలు నుంచి కేసముద్రంకు మంగళవారం పద్మావతి ఎక్స్‌ప్రెస్‌లో తరలిస్తున్న 4 క్వింటాళ్ల బెల్లం, 25 కిలోల పటికను పట్టుకుని ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు వరంగల్ ఆర్పీఎఫ్ సీ.ఐ ఉడుగు నర్సింహ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రంకు చెందిన బానోతు అనిత(30), బానోతు బుజ్జి (35), లకావత్ కాంతి(45), లకావత్ రెడ్యా (50), ఆంబోతు బాబు(48)లు గుడుంబా తయారీకి ఉపయోగించేందుకుగాను 400 కిలోల బెల్లం, 25 కిలోల పటికను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలులో కోనుగోలు చేసి మంగళవారం ఉదయం పద్మావతి ఎక్స్‌ప్రెస్‌లో వస్తుండగా మహబూబాబాద్‌లో పట్టుకుని వారిపై కేసు నమోదు చేసి రైల్వే కోర్టులో హజర్ పరిచినట్లు ఆయన తెలిపారు. పట్టుకున్న బెల్లం విలువ రు.20,000, పటిక విలువ రు.400 ఉంటుందని సీఐ చెప్పారు.

పట్టుబడిన సెల్‌ఫోన్ దొంగ

డోర్నకల్ : రైళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతూ.. మహబూబాబాద్‌లో సెల్‌ఫోన్ దొంగిలించుకుపోయిన ము త్తు కాలిక్ అనే దొంగను అరెస్టు చేసి ఖాజీపేట రైల్వే కోర్టులో హాజరుపరిచినట్లు జీఆర్పీ సీఐడీ ఉపేందర్‌రావు తెలిపారు. డోర్నకల్ జీఆర్పీ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తమిళనాడులోని శివగంగ జిల్లా విత్తనారి గ్రామానికి చెందిన ముత్తు కాలిక్ డోర్నకల్‌లో ఓ హోటల్లో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునే వాడు ఇతనికి భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. 2004లో భార్యతో గొడవపడి కోయంబత్తూర్, చెన్నైలో హోటల్లో పనిచేస్తూ ఉండేవాడు ఇటీవల విజయవాడకు వచ్చి హోటల్లో పని చూసుకున్నాడు. ఈ క్రమంలో పని లేని సమయంలో రైళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతూ ఉండేవాడన్నారు. జూలై 26వ తేదీన మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకుని వెయిటింగ్ రూమ్‌లో ఉన్న హోంగార్డు నరేష్ సెల్‌ఫోన్ దొంగిలించుకుపోయాడన్నారు. దీంతో అతని పట్టుకుని, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని, అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు.

అడవిలో అక్రమంగా పని చేస్తున్న డోజర్ స్వాధీనం

గంగారం : గంగారం మండలం పరిధిలోని మహదేవుని గ్రామానికి అందెలగూడెం గ్రామాల మధ్య అటవీ పోడు భూముల్లో అక్రమంగా పనులు చేస్తున్న డోజర్‌ని గంగారం ఇన్‌చార్జ్ రేంజర్ సీహెచ్. శ్రీనివాసరావు స్వాధీనం చేసుకున్నారు. అటవీ చట్టానికి విరుద్ధంగా రిజర్వు ఫారెస్టులో నాలుగు ఎకరాల మేర పోడు నరికి ఆ భూమిలో సాగు పనులు చేస్తుండటంతో సమాచారం అందుకున్న రేంజర్ తన సిబ్బందితో దాడిచేసి డోజర్‌ను స్వాధీనం చేసుకుని డివిజన్ కార్యాలయానికి తరలించారు. ట్రాక్టర్లు కాని ఇతర డోజర్ యజమానులు కాని చట్టానికి విరుద్ధంగా పోడు పనులు చేపడితే శిక్ష తప్పదన్నారు.

వడ్డీవ్యాపారులకు కౌన్సిలింగ్

డోర్నకల్ : డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ రాజయ్య మంగళవారం వడ్డీ వ్యాపారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. వడ్డీ వ్యాపారస్తులు ప్రజలకు అధిక వడ్డీలకు అప్పులు ఇస్తూ బలవంతంగా వసూలు చేయడం నేరమని అన్నారు. వడ్డీ వ్యాపారస్తులు పాస్‌బుక్కులు, బ్యాంకు అకౌంట్ బుక్స్, ఏటీఎం కార్డులు, రిజిస్ట్రేషన్ కాగితాలపై సంతకాలు పెట్టించుకుని గిరిగిరి, వారం, నెలకు డబ్బులను వడ్డీలకు ఇస్తూ బలవంతంగా డబ్బులు వసూలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. వడ్డీ వ్యాపారస్తులు తమ పద్దతి మార్చుకోకపోతే సహించేది లేదని సీఐ రాజయ్య వడ్డీ వ్యాపారులను హెచ్చరించారు.



డోర్నకల్ పోలీస్‌స్టేషన్‌లో వడ్డీ వ్యాపారస్తులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న సీఐ రాజయ్య

ఆంధ్రజ్యోతి
మహబూబాబాద్
4
మహబూబాబాద్ । బుధవారం 2 ఆగస్టు 2017
మహబూబాబాద్ । గూడూరు । కేసముద్రం । నెల్లికుదురు

'ప్రతీ గ్రామంలో మీసేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి'

నెల్లికుదురు: ప్రతీ గ్రామంలో మీసేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఇంటర్‌నెట్ అసోసియేషన్ కేఫ్ జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ తిరుమలరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొన్ని గ్రామాలల్లోనే మీసేవా కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసిందని దీంతో నిరుద్యోగులు నిరాశకు గురైనారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట మండలంలో నాలుగు మీసేవా కేంద్రాలంటూ ప్రకటించి తర్వాత మూడు ఖాళీలు ఉన్నాయంటూ నోటిఫికేషన్ ఇవ్వడంలో అంతర్యామేమిటన్నారు. కార్యక్రమంలో జగదీశ్వరాచారి, అశోక్, దాసు, వీరాచారి, రవికుమార్, బాలాజీ, నరేష్ పాల్గొన్నారు.

'ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి'

ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటోలతో ర్యాలీ



కేసముద్రంలో ఆటోలతో ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

కేసముద్రం : ఆటో కార్మికుల కోసం రూ.వెయ్యి కోట్లతో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట భిక్షపతి డిమాండ్ చేశారు. ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ అనుబంధ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కేసముద్రంలో మంగళవారం ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కొనుగోళ్లకు బ్యాంకు రుణాలను వడ్డీ లేకుండా అందజేయాలని, రవాణాశాఖాధికారుల వేధింపులు మానుకోవాలని, నిరుపేద కార్మికులకు డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంద భాస్కర్, రావుల వెంకన్న, తీగల దశరథం, బనిశెట్టి సత్యనారాయణ, యూసుఫ్, సాయి, నాగేష్, నరేష్, యాకయ్య, వెంకన్న, రవి, అనిల్, ప్రవీణ్, ప్రశాంత్, వెంకటేష్, అశోక్, కరుణాకర్, సందీప్, వెంకన్న, సతీష్ పాల్గొన్నారు.

లక్షపిడికిళ్లు..లక్ష నినాదాల సభకు తరలిన ఆటో డ్రైవర్లు

మహబూబాబాద్ టౌన్: ఆగస్టు 1న ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హన్మకొండలో నిర్వహించిన లక్ష పిడికిళ్లు... లక్ష నినాదాల సభకు మానుకోట నుంచి ఆటో డ్రైవర్లు భారీగా తరలి వెళ్లారు. జిల్లా కేంద్రం నుంచి ఆటో డ్రైవర్లు రైలు, వాహనాల ద్వారా వరంగల్‌కు తరలారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నలమాస సాయి, రంజాన్ మాట్లాడుతూ తెలంగాణలో ఆటో డ్రైవర్లు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొద్దంతా కష్టపడినా చేతిలో చిల్లి గవ్వ లేకుండా ఇంటికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది న్నారు. ఫైనాన్స్‌లో ఆటోలు కొనుగోలు చేసి నెలవారి కిస్తీలు కడుతూ అప్పుల పాలవుతున్నారని వాపోయారు. ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి బడ్జెట్‌లో రూ. 1000కోట్లు కేటాయించి ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.


దామరవంచ శివారు శక్రుతండాలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న తండావాసులు

కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ

గూడూరు రూరల్: గూడూరు మండలం దామరవంచ శివారు శక్రుతండా వాసులు ఆరు నెలలుగా వీధి దీపాలు లేక అవస్థలు పడుతున్నారు. పలుమార్లు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. దీంతో ఆగ్రహించిన తండా వాసులు సోమవారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎల్‌హెచ్‌పీఎస్ మండలం అధ్యక్షుడు రాంచందర్‌నాయక్ ఆధ్వర్యంలో సాగిన ఈ కార్యక్రమంలో రవి, మంగ, లచ్చు, చందూలాల్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన పసుపు వేలం పాటలు

కేసముద్రం : కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో మంగళవారం పసుపు వేలం పాటలు గంట తరబడి నిలిచిపోయాయి. పత్తి, ధాన్యం వేలం పాటల అనంతరం పసుపు పాటల ప్రారంభానికి ముందు వ్యాపారుల మధ్య వివాదం ఏర్పడింది. దీంతో పసుపు వేలం పాటలను నిలిపివేశారు. వ్యాపారుల మధ్య సయోధ్య కుదిరిన అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు పసుపు వేలం పాటలు ప్రారంభమయ్యాయి. ఈ ఆలస్యంలో రైతులు ఇబ్బందులు పడ్డారు.

సామర్థ్యాల పెంపునకు త్రీఆర్స్

నెల్లికుదురు : విద్యార్థులు రాయడం, చదవడం, లెక్కలు చేయడం వంటి సామర్థ్యాల పెంపే లక్ష్యంగా త్రీఆర్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఈవో గుగులోతు రాము తెలిపారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మంగళవారం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో వెనకబడిన ముందు వరుసలోని విద్యార్థులను గ్రూపులుగా విభజించి వారిలో సామర్థ్యాలను పెంచేందుకు ప్రభుత్వం ఎస్ఎస్ఏ ద్వారా ఆగస్టు 1 నుంచి 60 రోజులపాటు త్రీఆర్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పాకాల వాగు నుంచి నీటిని తీసుకువస్తున్న తీజ్ కమిటీ సభ్యులు

వైభవంగా తీజ్ వేడుకలు ప్రారంభం

గూడూరు: గూడూరులోని బస్టాండ్ సమీపంలో మంగళవారం రాత్రి తీజ్ కమిటీ ఆధ్వర్యంలో తీజ్ వేడుకలను బంజారాలు వైభవంగా ప్రారంభించారు. పాకాల వాగు నుంచి నీటిని తీసుకు వచ్చి బుట్టల్లో గింజలు చల్లి వేదికపై పేర్చారు. ఇదే సమయంలో పాకాల వాగు ఒడ్డున సేవాలాల్ గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు వాంకుడోత్ భరత్‌నాయక్ మాట్లాడుతూ 9 రోజుల పాటు బంజారాల బతుకమ్మ వేడుకలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ వేడుకల్లో బంజారాలు నిత్యం పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో దారావత్ శ్రీనివాస్, బానోత్ రామన్ననాయక్, ఆంగోత్ ధర్నానాయక్, భూక్య సురేష్‌నాయక్, వాల్యానాయక్, వెంకన్న, పూల్యానాయక్ పాల్గొన్నారు.

'సర్దార్ పాపన్న జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి'

నెల్లికుదురు: సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని గౌడసంఘం నాయకుడు బైరు యాదగిరిగౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం కోసం సర్వాయి పాపన్న మొగల్ చక్రవర్తులతో పోరాడిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బైరు పటేల్ రవిగౌడ్, బైరు వెంకటేశ్వర్లు, కొయ్యేడి సోమయ్యగౌడ్, కొయ్యేడి యాకాంతం గౌడ్, జంపయ్యగౌడ్, బైరు శ్రీనివాస్‌గౌడ్, దేవరాజుగౌడ్, యాకన్నగౌడ్ పాల్గొన్నారు.

కాట్రపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక


లక్ష్మణ్

కేసముద్రం : మండలంలోని కాట్రపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా జాటోత్ లక్ష్మణ్‌ను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కోఆర్డినేటర్ గుగులోత్ దస్రూనాయక్ తెలిపారు. ఈ కమిటీ ఉపాధ్యక్షులుగా బొంత సంపత్, ధారావత్ శంకర్, కార్యదర్శులుగా చాపర్తి యాకాంతం, నూనావత్ రాము, పాల్వాయి సురేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా గుల్లె కరుణాకర్, సందెపాక జంపయ్య, యాటగాని యాకయ్య, కోశాధికారి మాచర్ల సత్యనారాయణ ఎంపిక చేసినట్లు వెల్లడించారు.

జాతీయ స్థాయి తైక్వాండోకు ఎంపిక


విద్యార్థిని అభినందిస్తున్న కరస్పాండెంట్ యాకాంతంగౌడ్

కేసముద్రం : విలేజ్ కేసముద్రం శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థిని బండారు స్ఫూర్తి ఈనెల 3 నుంచి 5 వరకు ఆగ్రాలో నిర్వహించనున్న 3వ జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ తెలిపారు. కోచ్ కల్లెపల్లి రమేష్ శిక్షణలో ఇటీవల ఘట్‌కేసర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి 12 నుంచి 14 ఏళ్ల క్యాడెట్ విభాగంలో ప్రథమ స్థానం పొంది బంగారు పతకం సాధించి జాతీయస్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. ఇదిలా ఉండగా ధన్నసరి సేయింట్ జాన్స్ స్కూల్‌కు చెందిన టి.మణికంఠ, ఉప్పరపల్లి జడ్పీహైస్కూల్‌కు చెందిన రావుల తేజశ్రీ సైతం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ రమేష్ తెలిపారు.

'హైకోర్టు ఉత్తర్వులను రద్దు చేయాలి'


సమావేశంలో మాట్లాడుతున్న దేవేందర్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్‌రూల్స్ అమలుకు హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేసేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు పులి దేవేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పంచాయితీరాజ్, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఒకే నిబంధనకింద పదోన్నతులు ఇవ్వాలని ఇటీవల కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి ఆమోదంతో అందరు ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు నిబంధనలు అమలు చేయాలని జీవో తెచ్చిందన్నారు. యథాస్థితి కొనసాగించేలా హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేసేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు చలపతి, హాల్యానాయక్, ఎల్లయ్య, జైత్‌రాం, సుధాకర్, రామచంద్రు, బోడ రాజేష్‌నాయక్, నవీన్, నరసింహులు, కుమారస్వామి, ఆదిరెడ్డి, ప్రవీన్, కిరణ్, మస్తాన్, రవీందర్, అనిల్ పాల్గొన్నారు.

'ఆశ్రమ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : ఆశ్రమ పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక జిల్లా అధ్యక్షుడు మాలోతు వెంకన్న ఆరోపించారు. మహబూబాబాద్‌లో మంగళవారం జిల్లా కార్యదర్శి ఇరుగు మనోజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చింటు, దేవేందర్, నరేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15 తర్వాత రెవెన్యూ రికార్డుల నవీకరణ


తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న జేసీ దామోదర్‌రెడ్డి

జేసీ దామోదర్‌రెడ్డి

గూడూరు: జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఆగస్టు నెల 15వ తేదీ తర్వాత రెవెన్యూ రికార్డుల నవీకరణ చేపట్టడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ దామోదర్‌రెడ్డి అన్నారు. గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1983 సంవత్సరం నుంచి రెవెన్యూ రికార్డులు సవ్యంగా లేవని, పట్వారీ వ్యవస్థ తర్వాత వీఆర్వో వ్యవస్థ రావడం, ఇదే సమయంలో రెవెన్యూ సిబ్బందిపై కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్‌లతో పాటు ఇతర పనుల భారం పడడంతో రెవెన్యూ రికార్డులు అప్‌డేట్ కాలేదన్నారు. ఇటీవల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర రైతు సర్వే ప్రకారం రెవెన్యూ రికార్డుల్లో తేడాలు ఉన్నాయని, మృతి చెందిన వారి పేరునే ఇంకా పట్టాలు ఉండడం, వ్యక్తిగత అవసరాల నిమిత్తం రైతులు ఎక్కువ భూమి ఉన్నట్లు నమోదు చేసేకోవడం జరిగిందని, ఇకపై గ్రామాల్లో రైతుల సమక్షంలో సర్వే నిర్వహించి రికార్డులను క్రమబద్ధీకరించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. వివాదస్పద భూములను మినహాయించి మిగిలిన వాటిని నెల రోజుల్లో నవీకరణ చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాల కోసం తీసుకున్న భూములను మినహాయించి రికార్డులు సరిచేయడంతో భూముల వివరాలు తెలుస్తాయన్నారు. వీటిని కంప్యూటర్లో నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.వి.రాజు పాల్గొన్నారు.

పహణీ సవరణను పరిశీలించిన జేసీ..

కేసముద్రం : రెవెన్యూ రికార్డులను సవరించే ప్రక్రియను కేసముద్రం తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం జాయింట్ కలెక్టర్ దామోదర్‌రెడ్డి పరిశీలించారు. పహణీల సవరణను ఏ విధంగా చేస్తున్నారనే విషయాన్ని తెలుసుకున్నారు. వినూత్న పద్ధతుల్లో ఇక్కడి రెవెన్యూ అధికారులు రికార్డు చేయడాన్ని ఆయన అభినందించారు. ఇదే విధానాలను జిల్లా అంతటా అమలు చేయనున్నట్లు జేసీ వెల్లడించారు. ఆయన వెంట తహసీల్దార్ యోగీశ్వర్ రావు ఉన్నారు.

'ప్రతీ గ్రామంలో మీసేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి'

నెల్లికుదురు: ప్రతీ గ్రామంలో మీసేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఇంటర్‌నెట్ అసోసియేషన్ కేఫ్ జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ తిరుమల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొన్ని గ్రామాలల్లోనే మీసేవా కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఇటీవల నోటీఫికేషన్ విడుదల చేసిందని దీంతో నిరుద్యోగులు నిరాశకు గురైనారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట మండలంలో నాలుగు మీసేవా కేంద్రాలంటూ ప్రకటించి తర్వాత మూడు ఖాళీలు ఉన్నాయంటూ నోటిఫికేషన్ ఇవ్వడంలో అంతర్యామేమిటన్నారు. కార్యక్రమంలో జగదీశ్వరాచారి, అశోక్, దాసు, వీరాచారి, రవికుమార్, బాలాజీ, నరేష్ పాల్గొన్నారు.

'ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి'

ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటోలతో ర్యాలీ



కేసముద్రంలో ఆటోలతో ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

కేసముద్రం : ఆటో కార్మికుల కోసం రూ.వెయ్యి కోట్లతో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట భిక్షపతి డిమాండ్ చేశారు. ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ అనుబంధ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కేసముద్రంలో మంగళవారం ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కొనుగోళ్లకు బ్యాంకు రుణాలను వడ్డీ లేకుండా అందజేయాలని, రవాణశాఖాధికారుల వేధింపులు మానుకోవాలని, నిరుపేద కార్మికులకు డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంద భాస్కర్, రావుల వెంకన్న, తీగల దశరథం, బనిశెట్టి సత్యనారాయణ, యూసూఫ్, సాయి, నాగేష్, నరేష్, యాకయ్య, వెంకన్న, రవి, అనీల్, ప్రవీణ్, ప్రశాంత్, వెంకటేష్, అశోక్, కరుణాకర్, సందీప్, వెంకన్న, సతీష్ పాల్గొన్నారు.

లక్షపిడికిళ్లు..లక్ష నినాదాల సభకు తరలిన ఆటో డ్రైవర్లు

మహబూబాబాద్ టౌన్: ఆగస్టు 1న ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హన్మకొండలో నిర్వహించిన లక్ష పిడికిళ్లు... లక్ష నినాదాల సభకు మానుకోట నుంచి ఆటో డ్రైవర్లు భారీగా తరలి వెళ్లారు. జిల్లా కేంద్రం నుంచి ఆటో డ్రైవర్లు రైలు, వాహనాల ద్వారా వరంగల్‌కు తరలారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నలమాస సాయి, రంజాన్ మాట్లాడుతూ తెలంగాణలో ఆటో డ్రైవర్లు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొద్దంతా కష్టపడినా చేతిలో చిల్లి గవ్వ లేకుండా ఇంటికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఫైనాన్స్‌లో ఆటోలు కొనుగోలు చేసి నెలవారి కిస్తీలు కడుతూ అప్పుల పాలవుతున్నారని వాపోయారు. ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి బడ్జెట్‌లో రూ. 1000కోట్లు కేటాయించి ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.


దామరవంచ శివారు శక్రుతండాలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న తండావాసులు

కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ

గూడూరు రూరల్: గూడూరు మండలం దామరవంచ శివారు శక్రుతండా వాసులు ఆరు నెలలుగా వీధి దీపాలు లేక అవస్థలు పడుతున్నారు. పలుమార్లు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. దీంతో ఆగ్రహించిన తండా వాసులు సోమవారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎల్‌హెచ్‌పీఎస్ మండలం అధ్యక్షుడు రాంచందర్‌నాయక్ ఆధ్వర్యంలో సాగిన ఈ కార్యక్రమంలో రవి, మంగ, లచ్చు, చందూలాల్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన పసుపు వేలం పాటలు

కేసముద్రం : కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో మంగళవారం పసుపు వేలం పాటలు గంట తరబడి నిలిచిపోయాయి. పత్తి, ధాన్యం వేలం పాటల అనంతరం పసుపు పాటల ప్రారంభానికి ముందు వ్యాపారుల మధ్య వివాదం ఏర్పడింది. దీంతో పసుపు వేలం పాటలను నిలిపివేశారు. వ్యాపారుల మధ్య సయోధ్య కుదిరిన అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు పసుపు వేలం పాటలు ప్రారంభమయ్యాయి. ఈ ఆలస్యంలో రైతులు ఇబ్బందులు పడ్డారు.

సామర్థ్యాల పెంపునకు త్రీఆర్స్

నెల్లికుదురు : విద్యార్థులు రాయడం, చదవడం, లెక్కలు చేయడం వంటి సామార్థ్యాల పెంపే లక్ష్యంగా త్రీఆర్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఈవో గుగులోతు రాము తెలిపారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మంగళవారం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో వెనకబడిన ముందు వరుసలోని విద్యార్థులను గ్రూపులగా విభజించి వారిలో సామార్థ్యాలను పెంచేందుకు ప్రభుత్వం ఎస్‌ఎస్‌ఏ ద్వారా ఆగస్టు 1 నుంచి 60 రోజులపాటు త్రీఆర్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'సర్దార్ పాపన్న జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి'

నెల్లికుదురు: సర్ధార్ సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని గౌడసంఘం నాయకుడు బైరు యాదగిరిగౌడ్ డిమాండ్ చేశాడు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం కోసం సర్వాయి పాపన్న మొగల్ చక్రవర్తులతో పోరాడిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బైరు పటేల్ రవిగౌడ్, బైరు వెంకటేశ్వర్లు, కొయ్యేడి సోమయ్య గౌడ్, కొయ్యేడి యాకాంతం గౌడ్, జంపయ్యగౌడ్, బైరు శ్రీనివాస్‌గౌడ్, దేవరాజుగౌడ్, యాకన్నగౌడ్ పాల్గొన్నారు.


పాకాల వాగు నుంచి నీటిని తీసుకువస్తున్న తీజ్ కమిటీ సభ్యులు

వైభవంగా తీజ్ వేడుకలు ప్రారంభం

గూడూరు: గూడూరులోని బస్టాండ్ సమీపంలో మంగళవారం రాత్రి తీజ్ కమిటీ ఆధ్వర్యంలో తీజ్ వేడుకలను బంజారాలు వైభవంగా ప్రారంభించారు. పాకాల వాగు నుంచి నీటిని తీసుకు వచ్చి బుట్టల్లో గింజలు చల్లి వేదికపై పేర్చారు. ఇదే సమయంలో పాకాల వాగు ఒడ్డున సేవాలాల్ గుడి నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు వాంకుడోత్ భరత్‌నాయక్ మాట్లాడుతూ 9 రోజుల పాటు బంజారాల బతుకమ్మ వేడుకలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ వేడుకల్లో బంజారాలు నిత్యం పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో దారావత్ శ్రీనివాస్, బానోత్ రామన్ననాయక్, ఆంగోత్ ధర్మానాయక్, భూక్య సురేష్‌నాయక్, వాల్యానాయక్, వెంకన్న, పూల్యానాయక్ పాల్గొన్నారు.

కాట్రపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక


లక్ష్మణ్

కేసముద్రం : మండలంలోని కాట్రపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా జాటోత్ లక్ష్మణ్‌ను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కోఆర్డినేటర్ గుగులోత్ దస్రూనాయక్ తెలిపారు. ఈ కమిటీ ఉపాధ్యక్షులుగా బొంత సంపత్, ధారావత్ శంకర్, కార్యదర్శులుగా చాపర్తి యాకాంతం, నూనావత్ రాము, పాల్వాయి సురేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా గుల్లె కరుణాకర్, సందెపాక జంపయ్య, యాటగాని యాకయ్య, కోశాధికారి మాచెర్ల సత్యనారాయణ ఎంపిక చేసినట్లు వెల్లడించారు.

జాతీయ స్థాయి తైక్వాండోకు ఎంపిక


విద్యార్థిని అభినందిస్తున్న కరస్పాండెంట్ యాకాంతంగౌడ్

కేసముద్రం : విలేజి కేసముద్రం శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థిని బండారు స్ఫూర్తి ఈనెల 3 నుంచి 5 వరకు ఆగ్రాలో నిర్వహించనున్న 3వ జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ తెలిపారు. కోచ్ కల్లెపల్లి రమేష్ శిక్షణలో ఇటీవల ఘట్‌కేసర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి 12 నుంచి 14 ఏళ్ల క్యాడెట్ విభాగంలో ప్రథమ స్థానం పొంది బంగారు పతకం సాధించి జాతీయస్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. ఇదిలా ఉండగా ధన్నసరి సేయింట్ జాన్స్ స్కూల్‌కు చెందిన టి.మణికంఠ, ఉప్పరపల్లి జడ్పీహైస్కూల్‌కు చెందిన రావుల తేజశ్రీ సైతం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ రమేష్ తెలిపారు.

'హైకోర్టు ఉత్తర్వులను రద్దు చేయాలి'


సమావేశంలో మాట్లాడుతున్న దేవేందర్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్‌రూల్స్ అమలుకు హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేసేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు పులి దేవేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పంచాయితీరాజ్, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఒకే నిబంధనకింద పదోన్నతులు ఇవ్వాలని ఇటీవల కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి ఆమోదంతో అందరు ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు నిబంధనలు అమలు చేయాలని జీవో తెచ్చిందన్నారు. యథాస్థితి కొనసాగించేలా హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేసేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు చలపతి, హాల్యానాయక్, ఎల్లయ్య, జైత్‌రాం, సుధాకర్, రామచంద్రు, బోడ రాంజీనాయక్, నవీన్, నరసింహులు, కుమారస్వామి, ఆదిరెడ్డి, ప్రవీన్, కిరణ్, మస్తాన్, రవీందర్, అనిల్ పాల్గొన్నారు.

'ఆశ్రమ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : ఆశ్రమ పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక జిల్లా అధ్యక్షుడు మాలోతు వెంకన్న ఆరోపించారు. మహబూబాబాద్‌లో మంగళవారం జిల్లా కార్యదర్శి ఇరుగు మనోజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చింటు, దేవేందర్, నరేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15 తర్వాత రెవెన్యూ రికార్డుల నవీకరణ

జేసీ దామోదర్‌రెడ్డి


తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న జేసీ దామోదర్‌రెడ్డి

గూడూరు: జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఆగస్టు నెల 15వ తేదీ తర్వాత రెవెన్యూ రికార్డుల నవీకరణ చేపట్టడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ దామోదర్‌రెడ్డి అన్నారు. గూడూరు తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1983 సంవత్సరం నుంచి రెవెన్యూ రికార్డులు సవ్యంగా లేవని, పట్వారీ వ్యవస్థ తర్వాత వీఆర్‌వో వ్యవస్థ రావడం, ఇదే సమయంలో రెవెన్యూ సిబ్బందిపై కల్యాణలక్ష్మీ, షాదీముబారక్‌లతో పాటు ఇతర పనుల భారం పడడంతో రెవెన్యూ రికార్డులు అప్‌డేట్ కాలేదన్నారు. ఇటీవల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర రైతు సర్వే ప్రకారం రెవెన్యూ రికార్డుల్లో తేడాలు ఉన్నాయని, మృతి చెందిన వారి పేరునే ఇంకా పట్టాలు ఉండడం, వ్యక్తిగత అవసరాల నిమిత్తం రైతులు ఎక్కువ భూమి ఉన్నట్లు నమోదు చేసేకోవడం జరిగిందని, ఇకపై గ్రామాల్లో రైతుల సమక్షంలో సర్వే నిర్వహించి రికార్డులను క్రమబద్ధీకరించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. వివాదస్పద భూములను మినహాయించి మిగిలిన వాటిని నెల రోజుల్లో నవీకరణ చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాల కోసం తీసుకున్న భూములను మినహాయించి రికార్డులు సరిచేయడంతో భూముల వివరాలు తెలుస్తాయన్నారు. వీటిని కంప్యూటర్‌లో నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎంఏ.రాజు పాల్గొన్నారు.

పహాణీ సవరణను పరిశీలించిన జేసీ..

కేసముద్రం : రెవెన్యూ రికార్డులను సవరించే ప్రక్రియను కేసముద్రం తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం జాయింట్ కలెక్టర్ దామోదర్‌రెడ్డి పరిశీలించారు. పహాణీల సవరణను ఏ విధంగా చేస్తున్నారనే విషయాన్ని తెలుసుకున్నారు. వినూత్న పద్ధతుల్లో ఇక్కడి రెవెన్యూ అధికారులు రికార్డు చేయడాన్ని ఆయన అభినందించారు. ఇదే విధానాలను జిల్లా అంతటా అమలు చేయనున్నట్లు జేసీ వెల్లడించారు. ఆయన వెంట తహసీల్దార్ యోగీశ్వర్ రావు ఉన్నారు.

తెలంగాణ జాతి గర్వించదగిన మహనీయుడు జయశంకర్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : తెలంగాణ ఉద్యమ పితామహుడు, తెలంగాణ సిద్ధాంతకర్త దివంగత ప్రొఫెసర్ జయశంకర్ జాతి గర్వించదగిన మహనీయుడని ట్వింకిల్ స్టార్ కరస్పాండెంట్ వీఎస్.పాణి అన్నారు. జిల్లా కేంద్రంలోని పాఠశాలలో జయశంకర్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యార్థులకు తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ వెనుకబాటుతనాన్ని తన ప్రసంగాల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సునితాదేవి, ఏవో దాసరి ప్రసాద్, జయపాల్ రెడ్డి, అక్బర్, శ్రీముఖి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం.. కాలుష్యాన్ని నివారిద్దాం

జిల్లాలో కొనసాగుతున్న హరితహారం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారిద్దామని వికాస్ వొకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ బిక్కి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని గోపాలపురం కాలనీలో కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పర్యావరణం కలుషితం కాకుండా ఉండాలంటే ప్రతీ ఇంటిలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాము, నరేష్, ప్రసాద్, సహదేవ్ విద్యార్థులు కార్తీక్, విజయ్, బ్రహ్మాచారి, ప్రవీన్, ప్రణయ్, మోహన్‌కృష్ణ, నసీరుద్దీన్, వినయ్, గణేష్, మక్బుల్ పాల్గొన్నారు.

జీవవైవిధ్య కమిటీ ఆధ్వర్యంలో..

జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని నర్సింహారావు, వడ్డెర కాలనీలో మొక్కలు నాటి ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 18వ వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న మాట్లాడుతూ.. రాబోయే తరాల కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించి వాతావరణ కాలుష్యాన్ని నివారిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ కో ఆర్డినేటర్ దైద వెంకన్న, మార్నేని కిరణ్, నాయిని రంజిత్, దుంప రాములు, జలేందర్, రవి, లక్ష్మణ్, శ్రీను, లక్ష్మీ, సరోజ, సుగుణమ్మ, రత్తమ్మ, శివమ్మ, ముత్యాలమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో బస్సు చిత్రానికి చక్రాలకు బదులు మొక్కలు పేర్చి వినూత్న కార్యక్రమం నిర్వహిస్తున్న నేను సైతం సభ్యులు

విశ్వ శకటానికి వృక్షాలే ప్రగతి చక్రాలు..

మహబూబాబాద్ టౌన్: ప్రపంచం మొత్తం ప్రగతి బాటలో పయనించాలంటే అందుకు వృక్షాలే మూలాధారమని నేను సైతం ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాన్ని చేట్టారు. హరితదీక్షలో భాగంగా 31వ రోజు మానుకోట ఆర్టీసీ డిపోలో ప్రపంచపటంతో రూపొందించిన బస్సు చిత్రాన్ని గీసి చక్రాలకు బదులుగా మొక్కలను పేర్చి వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ కె.రవి ప్రసాద్ మాట్లాడుతూ మానవులు లేకుంటే చెట్లు హాయిగా జీవిస్తాయని, చెట్లు లేకుండా మానవాళి మనుగడ కష్టతరమన్న సత్యాన్ని అందరూ గ్రహించాలన్నారు. 28వ వార్డు కౌన్సిలర్ డోలిలింగుబాబు మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నిమ్మల శ్రీను, నేను సైతం వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ సుభానీ, ఆరిపాక రాజేష్, గోగుల రాజు, యాళ్ల మురళీధర్‌రెడ్డి, నాయకులు లక్ష్మయ్య, ఉమామహేశ్వర్, ఎన్ఎస్.రావు, సురేష్, సమీర్ పాల్గొన్నారు.

హరితహారం మొక్కలు రోడ్డు పాలు



లైన్‌తండా వెళ్లే రోడ్డు పక్కనే వృథాగా పడేసిన మొక్కలు

గూడూరు: ప్రభుత్వం హరితహారం మూడో విడత కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి జిల్లాలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు మొక్కలు నాటాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇటీవల గూడూరు వచ్చిన మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చేతుల మీదుగా లైన్‌తండా వెళ్లే రహదారిలో మొక్కలు నాటాలని అటవీశాఖ అధికారులు నిర్ణయించారు. ఏ మేరకు కావాల్సిన మొక్కలను సిద్ధం చేశారు. కాని ఎమ్మెల్యే బిజీ షెడ్యూల్‌తో మొక్కలు నాటడం వీలుపడలేదు. దీంతో అటవీశాఖ అధికారులు కొన్ని మొక్కలను నాటి మరికొన్ని మొక్కలను రోడ్డు పక్క వదిలి వెళ్లారు. నాటిన మొక్కలకు రక్షణ లేకపోవడంతో పశువులు మొక్కలను ఆహారంగా తీసుకుంటుండగా, రోడ్డు పక్కన పడేసిన మొక్కలను పట్టించుకునే నాథుడే కరువయ్యారు.

విద్యార్థులపై దాడి హేయమైన చర్య

డీఎం రాజీనామా చేయాలంటూ ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా



బస్‌డిపో ఎదుట ధర్నా చేస్తున్న ఏబీవీపీ విద్యార్థులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: బస్‌పాస్‌లు ఇవ్వాలని అడిగిన విద్యార్థులపై డిపో సిబ్బంది దాడిచేయటం హేయమైన చర్య అని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మానుకోట పట్టణ సంయుక్త కార్యదర్శి శరత్ అన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రం లోని బస్‌డిపో ఎదుట మంగళవారం సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సుమారు పదిహేను వేల మంది విద్యార్థులు ఒకే కౌంటర్ ఏర్పాటు చేయడంద్వారా ఇబ్బందులు తప్పటంలేవన్నారు. రెన్యూవల్ కోసం రోజుల తరబడి తిరగాల్సి వస్తోందన్నారు. బస్‌పాస్‌ల జారీలో ఆలస్యమవుతున్న విషయంపై సంబంధిత అధికారులను అడిగితే విద్యార్థులపై దాడి చేశారని వారిపై డిపో మేనేజర్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నవీన్, సతీష్, సాయి, నరేష్, కావ్య, రవళి, మాధవి, రజినీకాంత్ పాల్గొన్నారు.

సాకలేక బిడ్డను దత్తత ఇచ్చిన నిరుపేద దంపతులు



దత్తత ఇచ్చిన శిశువును తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఐసీడీఎస్ పీడీ స్వర్ణలతలెనినా

మహబూబాబాద్ రూరల్ : బిడ్డను సాకలేక మరోకరికి దత్తత ఇచ్చిన సంఘటన జిల్లా కేంద్రంలోని లెనిన్‌నగర్ కాలనీలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఐసీడీఎస్ పీడీ స్వర్ణలత లెనినా తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని లెనిన్‌నగర్ కాలనీకి చెందిన రాపోలు జ్యోతి, బాబు దంపతులకు ముగ్గురు ఆడపిల్లలున్నారు. ఈ క్రమంలో మగశిశువు పుడతాడని ఆశించిన వారికి ఈ నెల 22న నాలుగో సంతానంగా కూడ ఆడ శిశువు జన్మించింది. దీంతో వారిని పోషించే స్థోమత లేకపోవడంతో జ్యోతి సొంత అక్క-ఆలకుంట్ల నాగలక్ష్మీ దంపతులకు పిల్లలు లేకపోవడంతో ఈనెల 25న వారికి దత్తత ఇచ్చింది. ఈ విషయం తెలుసుకున్న ఐసీడీఎస్ పీడీ స్వర్ణలతలెనినా శిశువును దత్తత తీసుకున్న దంపతుల నుంచి స్వాధీనం చేసుకుని వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి పాపను తల్లిదండ్రులకు చెంతకు చేర్చారు. ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవాలంటే www.cara.nic.in వెబ్‌సైట్లో సమాచారం ఉంటుందని తెలిపారు. పీడీ వెంట ఐసీడీఎస్ సిబ్బంది సులోచన, బిందు, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన వైద్యుడు, సిబ్బందికి ఘన సన్మానం

మహబూబాబాద్ టౌన్: జిల్లా ఆస్పత్రిలో పిడియాట్రిక్ సవిల్ సర్జన్‌గా పదోన్నతి పొందిన ఆర్ఎంవో జగదీష్, నర్సింగ్ సూపరిండెంట్‌గా పదోన్నతి పొందిన హెడ్ నర్సు లలితకుమారిని స్థానిక జిల్లా ఆస్పత్రిలో మంగళవారం తెలంగాణ వైద్యఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్-1 ఆధ్వర్యంలో సన్మానించారు. వీరిని ఆస్పత్రిలో సంఘం నాయకులు, సిబ్బంది సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బైరపాక శ్రీనివాస్, చంద్రబాయి, సీహెచ్. లక్ష్మి, ఇందిర, సుజయ, ఎమ్డీ. పాష, సత్తమ్మ, పుష్ప, కుమార్, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడి కుటుంబానికి సాయం

మహబూబాబాద్ టౌన్ : జిల్లాలో ఓ దివ్యాంగుడి కుటుంబానికి తోటి దివ్యాంగులు సాయపడ్డారు. మహబూబాబాద్ మండలం వేంనూరు గ్రామానికి చెందిన దివ్యాంగుడు దరిపెల్లి నర్సయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందాడు. అతని కుటుంబానికి సాయపడాలనే సంకల్పంతో జిల్లా కేంద్రంలోని టీస్టాల్ నిర్వాహకుడు గౌస్‌పాషాను సాయం అర్జించారు. ఆయన 50 కేజీల బియ్యాన్ని ఉచితంగా ఇచ్చారు. సదరు బియ్యాన్ని దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బూర్ల ఉపేందర్ నేతృత్వంలో మంగళవారం నర్సయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. దివ్యాంగుని కుటుంబానికి 50కేజీల బియ్యాన్ని అందించిన గౌస్‌పాషాకు సంఘం బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చెడుపాక ఉప్పలయ్య, శోభన్‌బాబు, శ్రీరంగం కృష్ణమూర్తి, బొశెట్టి రాజు, దుగ్గి సారయ్య, బొమ్మెర సంపత్, సలీం, యాకాంబ్రం, నాగముని, సతీష్, జంపాల రాజు, గాడుదుల శ్రీను, కందుల కృష్ణ పాల్గొన్నారు.



సదరం క్యాంపుకు హాజరైన దివ్యాంగులు

ముగిసిన సదరం క్యాంపు

మహబూబాబాద్ రూరల్ : దివ్యాంగుల కోసం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా పట్టణంలోని ఐకేపీ సెంటర్ భవనంలో సదరం క్యాంపును నిర్వహించినట్లు అర్థోపెడిక్ వైద్యులు చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని 16 మండలాలకు చెందిన దివ్యాంగులకు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్న వారికి మాత్రమే జిల్లా కేంద్రంలో మొత్తం 589 మందికి దివ్యాంగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. వీరికి త్వరలోనే సర్టిఫికేట్లు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సుబ్బారావు, బీపీఎం రవీందర్, సదరం క్యాంపు ఇంచార్జీ కిష్టయ్య, ఏపీఎంలు, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

వంట గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతను విరమించుకోవాలి

సీపీఎం, ఐద్వా ఆధ్వర్యంలో ఆందోళన



రాస్తారోకో నిర్వహిస్తున్న సీపీఎం, ఐద్వా నేతలు

మహబూబాబాద్ టౌన్: కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం, ఐద్వాల ఆధ్వర్యంలో వివేకానంద సెంటర్‌లో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి సమ్మెట రాజమౌళి, ఐద్వా డివిజన్ కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల మాట్లాడుతూ ఎన్నికల ముందు మోదీ నిత్యావసర సరుకుల ధరలను తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ధరలు పెంచి పేదలపై భారం మోపుతున్నారని ఆరోపించారు. ధరల నియంత్రణలో విఫలమైన ప్రభుత్వం తాజాగా గ్యాస్ సబ్సిడీ ఎత్తివేతకు కుట్రలు పన్నుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రావుల రాజు, బానోత్ సీతారాం, కుమ్మరికుంట్ల నాగన్న, చింతల భిక్షపతి, తోట శ్రీను, మల్లయ్య, యమగాని వెంకన్న, రాజయ్య, రాములు, రవి, అలీ పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో...

మహబూబాబాద్ రూరల్ : వంటగ్యాస్ సబ్సిడీని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి దుడ్డెల రాంమ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్యాల గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్‌తో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వెంకన్న, మల్లయ్య, నగేష్, యుగేందర్, విజయ, సుమలత, లత, ఉప్పలమ్మ, మౌనిక, భాగ్యమ్మ, ప్రమీల పాల్గొన్నారు.

పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో..

కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేస్తూ ప్రతినెల రూ.4 చొప్పున ధరలు పెంచే యోచనను తక్షణమే విరమించుకోవాలని పీవోడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొమ్మనబోయిన అనసూర్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతీ వస్తువుపై జీఎస్టీ పన్నును విధించి ప్రజలపై అధిక భారాన్ని కేంద్ర ప్రభుత్వం మోపుతుందని ఆరోపించారు. వెంటనే వంటగ్యాస్ సబ్సిడీని ఎత్తివేయకుండ చర్యలు తీసుకోవాలని కోరారు.

'రక్తదానంతో మరొకరిని కాపాడుదాం'

మరిపెడ (చిన్నగూడూరు): ఒకరి రక్తదానం విలువైన నిండు ప్రాణానికి పునర్జీవం పోస్తుందని తెలంగాణ ఫోటో గ్రాఫర్స్ సంఘం నాయకుడు షేక్ ఫక్రుద్దీన్ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న మహా రక్తదాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, శస్త్ర చికిత్స సమయాల్లో రక్తం అందక పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని దీంతో పలు కుటుంబాలు ఆసరా కోల్పోతున్నాయన్నారు. ప్రతీ పౌరుడు సామాజిక బాధ్యతగా బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని పీహెచ్‌సీలో నిర్వహించనున్న రక్తదాన శిబిరంలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

వామ్మో..! ఆర్‌అండ్‌బీ రోడ్లు...!



సూర్యాపేట-మహబుబాబాద్ మధ్య కుంగిన ఎన్‌హెచ్ రోడ్డు
ఇన్‌సెట్లో వీరారం-ఎల్లంపేట మధ్య పగుళ్లు వచ్చిన ఆర్‌అండ్‌బీ రోడ్డు

- కుంగుతూ.. నిట్ట నిలువునా పగులుతున్న వైనం
- పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు

మరిపెడ(చిన్నగూడూరు): ప్రయాణం అభద్రతగా మారుతుంది. ఎదురుగా దూసుకొస్తున్న వాహనంతో కాదు.. వేగంతో ప్రయాణిస్తున్న మన వాహనంతో కూడా కాదు.. కుంగిపోతున్న రహదారులతో ప్రమాదం పొంచి ఉంది. ముందునుయ్యి..వెనుక గొయ్యి అన్నచందంగా మారుతున్నాయి. జాతీయ రహదారులు..రహదారులు ఇలా.. మృత్యు కుహరాల్లా మారుతున్న సదరు శాఖ నిర్లిప్తతంగా వ్యవహరిస్తోందని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. సూర్యాపేట- మహబుబాబాద్ మధ్యలో బురహాన్‌పురం వద్ద జాతీయ రహదారి 65 ఈ విధంగా కుంగి మ్యాన్‌హోల్స్‌ను తలపిస్తోండగా.. వీరారం-దుబ్బ తండా మధ్యలో ఆర్‌అండ్‌బీ రోడ్డు నాణ్యత లోపం తో నిట్టనిలువనా చీలిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

టాడు డివిజన్ అధ్యక్షుడు రాజేష్ నాయక్



పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో యూనియన్ నాయకులు

తొర్రూరు: ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆటో డ్రైవర్ల యూనియన్ డివిజన్ గౌరవ అధ్యక్షుడు, సర్పంచ్ ధరావత్ రాజేష్‌నాయక్ కోరారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ఆటో కార్మికులకు డబుల్ బెడ్‌రూం గృహాలను కేటాయించాలని కోరారు. పట్టణ కేంద్రంలో ఆటో యూనియన్ ఏర్పాటుకు రెవెన్యూ అధికారుల సహకారంతో స్థలం కేటాయించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లు హన్మకొండలో నిర్వహించే సభను విజయవంతం చేయడానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు బానోతు శ్రీను, యాకయ్య, వెంకన్న, రాము, ప్రతాప్, ఉపేందర్, సోమన్న, యాకయ్య, మైబెల్లి, శ్రీహరి, వెంకన్న, లాలుసింగ్ పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట: వరంగల్‌లో జరిగిన బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల ఆటో డ్రైవర్లు మంగళవారం వరంగల్ సభకు తరలివెళ్లారు. ఆటో డ్రైవర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బత్తుల రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యాభై ఏళ్లు నిండిన ప్రతి డ్రైవర్‌కు పించన్ వసతి కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిల్లీ, నరేష్, మల్లేష్, వెంకటేశ్వర్లు, వెంకన్న, యాకయ్య, బాబు, నరేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని కప్ప తల్లికి పూజలు

నర్సింహులపేట: వర్షాలు సమృద్ధిగా కురువాలని కోరుతూ మండలంలోని పెద్దనాగారం గ్రామంలో మంగళవారం పలువురు మహిళలు కప్పతల్లికి పసుపు, కుంకుమతో అలంకరించి వాన దేవున్ని తలుస్తూ పూజలు చేశారు. అలాగే సామూహిక కోలాటం వేశారు. కార్యక్రమంలో దుస్సా సుగణమ్మ, భద్రమ్మ, రాణి, వెంకటమ్మ, వీరమ్మ పాల్గొన్నారు.

కురిసిన వర్షం రైతుల్లో హర్షం..

మండల కేంద్రంతో పాటు బొజ్జన్నపేట, జయపురం, వంతడుపల, రామన్నగూడెం, కౌసల్యదేవిపల్లి, కొమ్ములవంచ గ్రామాల పరిదిలో మంగళవారం ఉదయం భారీ వర్షం కురువడంతో రైతుల్లో ఆనందం నెలకొంది. రెండు వారాల నుంచి వరుణుడు మఖం చాటేయడంతో పునాస పంటలు ఎండల తీవ్రతకు అర్ధాంతరంగా ఎండిపోతుండడంతో అన్నదాతలు ఆందోళన చెందారు. రైతుల ఆవేదనను ఆంధ్రజ్యోతి మినీలో 'కమ్మిన కరువు మేఘం' అనే కథనం ప్రచురితం కావడం మంగళవారం ఉదయం భారీ వర్షం కురవడం గమనార్హం.

హైస్కూల్‌లో నాటిన మొక్కలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



నర్సింహులపేట హైస్కూల్‌లో మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నర్సింహులపేట: హరితహారంపై నిర్లక్ష్యమేలా.. నర్సింహులపేట హైస్కూల్‌లో నిరుపయోగంగా హరితహారం మొక్కలు అనే కథనం ఆంధ్రజ్యోతి మినీలో మంగళవారం ప్రచురితమైన కథనానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌రెడ్డి స్పందించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒక్కో మొక్కను దత్తత తీసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు, వీరేందర్, రాజు, యాకయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

'విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు'

దంతాలపల్లి: ఆశ వర్కర్లు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని పీహెచ్‌సీ వైద్యుడు అక్షయ్‌కుమార్, సీతారాంరాజులు హెచ్చరించారు. ఈసందర్భంగా వారు మంగళవారం పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది, ఆశాలతో ప్రత్యేక సమావేశం అయ్యారు. 12 సబ్‌సెంటర్లలో పని చేసే వైద్య సిబ్బంది, ఆశాలు క్రమం తప్పకుండా గ్రామాలతో పాటు, శివారు పల్లెలను, తండాల్లో పర్యటించాలన్నారు. ఆగస్టు 17 నుంచి ఎంఆర్ వ్యాక్సిన్‌పై ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో బాలాజీ నాయక్, సూపర్‌వైజర్లు కాంతమ్మ, వెంకన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సర్వే నెంబర్లపై క్షేత్రస్థాయి సమావేశం

దంతాలపల్లి: మండలంలోని బొడ్లాడ, నిధానపురం, రామానుజపురం, కుమ్మరికుంట్ల, ఆగపేట గ్రామాల్లో సోమవారం రెవెన్యూ అధికారులు రైతుల సర్వేనెంబర్ల ప్రకారం క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూములు ఏ సర్వే నెంబర్లలో, ఎంత భూములున్నాయనే దానిపై క్షేత్ర స్థాయి పరిశీలిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గిర్దావర్ వేణుగోపాల్, సీనియర్ అసిస్టెంట్ రాజేందర్, వీఆర్వోలు రమేష్, లావణ్య, రాంచంద్రయ్య, అశోక్, నారాయణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

విద్యా రంగం సమస్యలపై ఆర్డీవోకు వినతి పత్రం



ఆర్డీవోకు వినతి పత్రం అందిస్తున్న ఏబీవీపీ నాయకులు

తొర్రూరు: ప్రభుత్వం విద్యారంగం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఎనగందుల శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడి పెరిగిపోయిందన్నారు. సకాలంలో స్కాలర్ షిప్‌లు అందించకపోవడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు విద్యకు దూరమయ్యే దుస్థితి నెలకొందన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో కృష్ణవేణికి అందించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ఎన్.రాజు, నరేష్, శ్యాం, ప్రశాంత్, కల్యాణ్, సాయి, శ్రీకాంత్, మురళి, సందీఫ్ తదితరులు పాల్గొన్నారు.

'హెల్త్ అసిస్టెంట్‌ల వేతనాలను విడుదల చేయాలి'

దంతాలపల్లి: హెల్త్ అసిస్టెంట్‌ల వేతనాలను వెంటనే విడుదల చేయాలని మంగళవారం ఆ సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎమ్. సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలల నుంచి వేతనాలు అందకపోవడంతో తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీను, చలపతి పాల్గొన్నారు.

'రెడ్యా నాయక్‌ను విమర్శించే హక్కు కాంగ్రెస్‌కు లేదు'

దంతాలపల్లి: ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు బట్టునాయక్‌కు లేదని దంతాలపల్లి ఎంపీటీసీ వీరబోయిన కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ డోర్నకల్ నియోజక వర్గంలో ఎక్కడ చూసిన రెడ్యానాయక్ అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయన్నారు. ఎస్సారెస్పీ కెనాల్ పనులు, దంతాలపల్లిని మండల కేంద్రంగా గుర్తింపుకు శ్రీకారం చుట్టింది రెడ్యానాయక్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేసే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, పీఈటీ వెంకన్న, రాములు, మంగీ రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకలు, నోట్‌బుక్స్ పంపిణీ

తొర్రూరు: మండలంలోని వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పలకలు, నోట్ బుక్స్ అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శీలం వెంకన్నగౌడ్ మాట్లాడుతూ వందేమాతరం ఫౌండేషన్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విద్యలో మరింతగా రాణించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం టి. స్వాతి, ఎస్ఎంసీ చైర్మన్ హుస్సేన్, ఉపాధ్యాయురాలు కరుణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే మండల కేంద్రానికి రాక

దంతాలపల్లి: డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ బుధవారం ఎస్సారెస్పీ డీబీఎం 60 కెనాల్‌లో జంగల్ కటింగ్ పనుల నిర్వహణ కోసం శంకుస్థాపనకు హాజరు కానున్నారని మండల పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం నుంచి డీబీఎం 60 పనులను పరిశీలిస్తారన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సత్యవతి రాథోడ్

నర్సింహులపేట: మండలంలోని కొమ్ముల వంచ గ్రామంలో జూలై 22న డెంగీ జ్వరంతో మృతి చెందిన డొనికని సూరమ్మ కుటుంబాన్ని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే సత్యవతి రాథోడ్ మంగళవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు కొమ్మినేని రవీందర్, బండ భిక్షం రెడ్డి, ఉప సర్పంచ్ పటేల్ రామన్న, దాట్ల ఉప సర్పంచ్ రామ న్న, సోమన్న, వెంకన్న ఉన్నారు.

'పింగళి వెంకయ్య జయంతిని జయప్రదం చేయాలి'

మరిపెడ(చిన్నగూడూరు): భారత త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 141 జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని వివేకానంద పాఠశాల డైరెక్టర్ పాలబిందెల సోమయ్య అన్నారు. త్రివర్ణ పతాకం రూపకల్పన చేసిన మహనీయుడిని జాతి స్మరించుకోవాలన్నారు.



రైల్వేస్టేషన్‌లో హెల్మెట్‌పై అవగాహన

మహబూబాబాద్ క్రైం: మానుకోట రైల్వేస్టేషన్‌లో మంగళవారం రవాణాశాఖ అధికారి భద్రునాయక్ ఆధ్వర్యంలో ద్విచక్రవాహన దారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసే సమయంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నందున ప్రతీ ఒక్కరు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్రవాహన దారులకు మూడుసార్లు జరిమానాలు విధించినప్పటికీ పద్దతి మార్చుకోక నాలుగోసారి హెల్మెట్ లేకుండా పోలీసులకు చిక్కితే వారి లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ ఏడాది నిర్వహించనున్న రోడ్డు భద్రతావారోత్సవాల్లో భాగంగా ఇప్పటి నుంచే ద్విచక్రవాహన దారులకు పెనాల్టీలను విధిస్తున్నామని తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సమయం నాటికి అందరూ హెల్మెట్ దరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.


రైల్వేస్టేషన్‌లో ద్విచక్రవాహన దారులకు అవగాహన కల్పిస్తున్న డీటీవో భద్రునాయక్

కస్తూర్బా పాఠశాలను సందర్శించిన డైరెక్టర్ రాధారెడ్డి

గంగారం: మండల కేంద్రంలో రెండు మాసాల క్రితం ప్రారంభించిన కస్తూర్బా గాంధీ పాఠశాలను పాఠశాలల డైరెక్టర్ రాధారెడ్డి మంగళవారం సందర్శించారు. పాఠశాల భవన సముదాయాన్ని పిల్లలకు అన్ని విధాలుగా ఉంటుందా లేదా అని తెలుసుకున్నారు. కాని పాఠశాలలో 40మంది విద్యార్థులు చేరినట్లు రికార్డులు ఉన్నా ఒక్కరు కూడా పాఠశాలలో లేకపోవడంతో పాఠశాలలో మంగళవారం విధుల్లో చేరిన ఆరుగురు ఉపాధ్యాయులను మండలం మొత్తం తిరిగి డ్రాప్‌అవుట్‌లను గుర్తించి చేర్చుకోవాలని సూచించారు. పాఠశాలలో చేరే విద్యార్థులకు గిరిజన బాలికల వసతి గృహంలో బోజన సౌకర్యం కల్పించాలన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్థులు తమ వంతు కృషి చేయాలని, చిన్నారులను పాఠశాలలో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో గుమ్మడి లక్ష్మీనారాయణ, తహసీల్దార్ మాదవపెద్ది వెంటకరెడ్డి, సర్పంచ్ జజ్జరి వసంత, తుడుందెబ్బ నాయకులు బూర్కా యాదగిరి పాల్గొన్నారు.

ప్రచార ఆర్భాటంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం

సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

మరిపెడ(చిన్నగూడూరు): రాష్ట్ర ప్రభుత్వం ప్రచార ఆర్భాట పాలన సాగిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భౌగోళిక తెలంగాణ మాత్రమే ఏర్పడిందన్నారు. స్వరాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సామాజిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హామీల వర్షంతో అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని అభివృద్ధిలో మాత్రం అడుగు ముందుకు పడటం లేదన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లకు మోక్షంలేదని, దళితుల మూడు ఎకారల పథకం అమలు కావటం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి ప్రజల మధ్యకు రావలన్నారు. లేనిపక్షంలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నీళ్ల అడిగిన ప్రతీసారి కాలువలు తవ్వుతున్నారే తప్ప సాగునీళ్ల మాత్రం పొలాల్లో పారటం లేదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో నాయకులు అల్వాల వీరయ్య, గునిగంటి మోహన్, దుండి వీరన్న పాల్గొన్నారు.

❖ సినిమాలు ❖

వరంగల్ అర్బన్ జిల్లా

వరంగల్

దేవి: వాసుకి
ఎస్-2 సినిమాస్: గౌతమ్‌నంద, ఫిదా, ముబారకన్, డున్‌కిర్క్, నిన్నుకోరి
వెంకట్రామ: దండుపాళ్యం-2
రాధిక: డీజే దువ్వాడ జగన్నాథమ్
రామ్: ఫిదా
లక్ష్మణ్: ముబారకన్ (హిందీ)
జెమిని స్క్రీన్-1: గౌతమ్‌నంద
జెమిని స్క్రీన్-2: నిన్నుకోరి
రామకృష్ణ: నాకు నేనే

హన్మకొండ

అమృత: ఫిదా
అశోక: గౌతమ్‌నంద
శ్రీ విజయ: నిన్నుకోరి
శ్రీదేవి మాల్: నిన్నుకోరి, గౌతమ్‌నంద
శ్రీదేవి మాల్: ఫిదా, వాసుకి
శ్రీదేవి మాల్: ముబారకన్

కాజీపేట

భవాని: ఫిదా
శాంభవి:గౌతమ్‌నంద

● మహబూబాబాద్

మహబూబాబాద్

ముకుంద్ : గౌతమ్‌నందా
లక్ష్మి : ఫిదా
వెంకట్రామ : బాహుబలి-2
శ్రీనివాస : మాయమాల్

కేసముద్రం

మోహన్ : గౌతమ్‌నందా

మరిపెడ

వెంకటేశ్వర: వైశాఖం
లక్ష్మి : ఫిదా
శాంతి : గౌతమ్‌నందా

డోర్నకల్

శ్రీలక్ష్మి : డీజే దువ్వాడ జగన్నాథం

తొర్రూరు

రామకృష్ణ : ఫిదా
అశ్విని : గౌతమ్‌నంద
వెంకటేశ్వర : నిన్నుకోరి

-మహబూబాబాద్ టౌన్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రోడ్డు ప్రమాదాల నివారణకు కొత్త చట్టాలు

హైవేలపై మద్యం షాపుల మూత
రూ.360 కోట్లతో 1400 బస్సుల కొనుగోలు
రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

హన్మకొండ అర్బన్: రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కొత్త చట్టాలను తీసుకరావడంతోపాటు హైవేలపై ఉన్న వైన్‌షాపులను మూసివేస్తామని రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. నగరంలోని ములుగురోడ్ సమీపంలో గల ఆర్టీసీ జోనల్ శిక్షణ కేంద్రంలో మంగళవారం హరితహారం లో భాగంగా మంత్రి మొక్కలు నాటారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా నిత్యం కోటికి పైగా వాహనాలు సంచరిస్తున్నాయని, వివిధ ప్రమాదాల మూలంగా నెలకు 7 వేల మంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు, సురక్షితమైన ప్రయాణానికి ప్రభుత్వం త్వరలో రవాణా శాఖలో కొత్త చట్టాలను తీసుకురాబోతుందన్నారు.



ఆర్టీసీ జోనల్ శిక్షణ కేంద్రంలో మొక్కలు నాటుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

ప్రధానంగా హైవేలపై ఉన్న మద్యం దుకాణాలను మూసివేయడంతో పాటు యాక్సిడెంట్ స్పాట్‌లను గుర్తించామన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం మూలంగానే ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయన్నారు. ద్విచక్ర వాహనదారులు కూడా విధిగా హెల్మెట్ పెట్టుకోవడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తుందన్నారు.

కొత్తగా 230 బస్సులు...

సిరిసిల్ల జిల్లాలో రూ.18 కోట్లతో డ్రైవర్ల శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతీ జిల్లాలో ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో డ్రైవర్ల శిక్షణ కేంద్రాన్ని నిర్మిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 96 డిపోల్లో బస్ స్టేషన్ల అభివృద్ధి కోసం ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ అభివృద్ధి నిధులు కేటాయించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. కొత్తగా ఏర్పాటైన జిల్లాల కోసం 230 కొత్త బస్సులను కొనుగోలు చేయడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రూ.360 కోట్లతో 1400 బస్సులను కొనుగోళ్ల చేశామన్నారు.

రోజుకు 90 లక్షల మందికి సేవలు.

రాష్ట్రవ్యాప్తంగా 1200 గ్రామాలకు బస్సు సౌకర్యం లేదన్నారు. కేవలం రోడ్లు సరిగా లేకపోవడం మూలంగానే ఈ గ్రామాలకు బస్సుల సౌకర్యం లేదని, వీటి మరమ్మతుల కోసం ప్రభుత్వం రవాణ శాఖకు రూ. 1000 కోట్లు కేటాయించదన్నారు. ఆర్టీసీ 21 జిల్లాల్లో నష్టాలతో నడుస్తున్నప్పటికీ నిత్యం ఆర్టీసీ నిత్యం రోజుకు 90 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు క్షేమంగా చేరవేస్తుందని, ఇందులో వరంగల్‌లో 10లక్షల మంది ప్రయాణికులు ఉన్నారన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ అమ్రపాలి, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, ఆర్టీసీ ఈడీ సత్యనారాయణ, ఆర్ఎం సూర్యకిరణ్, కార్పొరేటర్ వీర భిక్షపతి, డీవీఎం రాములు, డిపో మేనేజర్లు భూపతిరెడ్డి, భానుకిరణ్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నర్సంపేటలో...

నర్సంపేట : నర్సంపేట డిపోలో భద్రతావనం కార్యక్రమంలో భాగంగా మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి మంగళవారం మొక్కలు నాటారు. అనంతరం రాజధాని బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో ఆవరణలో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 96 డిపోల నుంచి ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. రూ.60కోట్లతో రాష్ట్రంలోని ప్రతీ బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు కల్పిస్తామన్నారు. సివిల్ సప్లయీ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరిక మేరకు నర్సంపేట డిపో 10పల్లె వెలుగు బస్సులను కేటాయిస్తామని మంత్రి హామీనిచ్చారు. వరంగల్ రీజన్ పరిధిలోని 33 మంది డ్రైవర్లను ఘనంగా సన్మానించారు. కాగా, నర్సంపేట ఆర్టీసీ డిపో ఆవరణలో భద్రత వనం కార్యక్రమంలో భాగంగా పెద్ది, రీజనల్ మేనేజర్ సూర్యకిరణ్ నర్సంపేట డిపో మేనేజర్ విజయరావు, కార్మికులతో కలిసి మంత్రి మొక్కలు నాటారు.

జనగామలో..

జనగామ, ఆంధ్రజ్యోతి: జనగామ జిల్లాలో మంగళవారం మంత్రి మహేందర్‌రెడ్డి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. పెంబర్తిలో రవాణ శాఖ యూనిట్ నూతన కార్యాలయ నిర్మాణం జరిగే ప్రదేశంలో శాసనమండలి విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితో కలిసి మొక్కలు నాటారు. స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు పెంబర్తి వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సుల హాల్టింగ్‌కు మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆర్టీసీ డిపో ఆవరణలో శాసనమండలి విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే యాదగిరిరెడ్డితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ సంస్థ ద్వారా 1400 బస్సులు కొనుగోలు చేశామని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు 120 కొత్త బస్సులు కేటాయించమన్నారు. కలెక్టర్ శ్రీదేవసేన, మునిసిపల్ చైర్‌పర్సన్ జి.ప్రేమలతారెడ్డి పాల్గొన్నారు.

అన్ని జిల్లా కేంద్రాల్లో పెనాల్టీ పాయింట్ల విధానం

రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

మట్టెవాడ (వరంగల్): రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో వాహనాలకు పెనాల్టీ పాయింట్లు అమలు చేస్తామని రోడ్డు, రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వరంగల్‌లోని జిల్లా రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో మంత్రి మహేందర్‌రెడ్డి హరితహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ వాహనాలకు పెనాల్టీ పాయింట్ల విధానం మంగళవారం నుంచి హైదరాబాద్‌లో అమలులోకి వచ్చిందని, దీనిని రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో కూడా అమలులోకి తెస్తామని చెప్పారు.

ఈ కొత్త విధానం వల్ల రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వాహనదారుడికి ముందు జరిమాన ఆ తర్వాత పాయింట్లను బట్టి చర్యలు ఉంటాయని చెప్పారు. వాహనదారుల్లో రహదారి భద్రత, క్రమ శిక్షణ అలవరచడానికి ఈ పెనాల్టీ విధానం దోహదపడుతుందన్నారు. ఈ విధానం అమలుకు పోలీసు, రవాణా శాఖలు సంయుక్తంగా సమన్వయంతో పని చేస్తాయన్నారు. రోడ్డు ఉన్న ప్రతీ గ్రామానికి బస్సులు నడపనున్నట్లు చెప్పారు. రవాణాశాఖలోని సిబ్బంది కొరతను సీఎం దృష్టికి తీసుకువచ్చి త్వరలో ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పారు.

ఆకు పచ్చని తెలంగాణ కోసమే హరితహారం కార్యక్రమంలో భాగంగా రవాణాశాఖ కార్యాలయాలు, బస్ డిపోలలోని ఖాళీ స్థలాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటుతున్నట్లు మంత్రి మహేందర్‌రెడ్డి చెప్పారు. వరంగల్ రవాణాశాఖ కార్యాలయంలో వాహనదారులకు ఉచితంగా పండ్ల మొక్కలను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.



జిల్లా రవాణ శాఖ కార్యాలయంలో మాట్లాడుతున్న మంత్రి

ఎంపీ దయాకర్, ఎమ్మెల్యే అరూరి రమేష్, డీటీసీ శివలింగయ్య, ఆర్టీవో వెంకటెడ్డి, ఖిలావరంగల్ తహసీల్దార్ సమ్మయ్య, ఆర్టీఏ మెంబర్ రాజు, రవాణ శాఖ అధికారులు రమేష్ రాథోడ్, కంచి వేణు, రవీందర్, వెంకటరమణ, అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు, కార్పొరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చెట్టుకు పుట్టిన రోజు వేడుక

చెట్టుకు పుట్టినరోజు పండుగచేసి పర్యావరణ పరిరక్షణలో తన బాధ్యతను చాటుకున్నాడు ములుగుకు చెందిన చుంచు రమేష్. స్థానిక తహసీల్దార్ కార్యాల య రోడ్డులోని ఆర్ఆర్ ఫొటోస్టూడియో, బట్టల దుకా ణం నడుపుతున్న రమేష్ హరితహారం కార్యక్రమంలో భాగంగా ఏడాది క్రితం తన షాపు ఎదుట మొక్కను నాటాడు. ప్రతీరోజు నీళ్లుపోస్తూ మొక్కను సంరక్షించాడు. ఈక్రమంలో ఏడాది తరువాత అది పెరిగి పెద్దదైంది. మంగళవారానికి సరిగ్గా మొక్కనాటి ఏడాది కావడంతో మిత్రులను ఆహ్వానించిన రమేష్ వారి సమక్షంలో చెట్టుకు మొదటి పుట్టినరోజు వేడుకలు జరిపారు. కేక్‌కూడా కట్‌చేయడంతో అందరూ చెట్టుకు శుభాకాంక్షలు చెప్పడంతోపాటు రమేష్ ఆలోచనను అభినందించారు.

-ములుగు



వివాహిత మృతదేహంతో రాస్తారోకో

పిల్లలకు న్యాయం చేయాలని బంధువుల డిమాండ్

ములుగు(జయశంకర్ జిల్లా) : భర్తచేతిలో బలైన బొంత సుమలత(26) మృతదేహంతో మంగళవారం ములుగులో జాతీయ రహదారిపై బంధువులు, మహిళా సంఘాల ప్రతినిధులు రాస్తారోకో చేశారు. ఎంజీఎంలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని ములుగుకు తీసుకురాగా న్యాయం కోరుతూ మొదట సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఎస్సై వెంకటేష్ నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వారు వినలేదు. ఓ దశలో తీవ్ర ఆగ్రహానికి గురైన సుమలత బంధువులు పోలీసుల అదుపులో ఉన్న భర్త యాదయ్యను తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. భార్యను హత్యచేయడంతో ఇద్దరు కుమార్తెలు అనాథలయ్యారని, వారి సంరక్షణను యాదయ్య చూస్తాడనే నమ్మకంలేదని పేర్కొన్నారు. అతడికి సంబంధించిన యావదాస్తిని పిల్లల పేరున రాసివ్వాలంటూ డిమాండ్ చేశారు. అక్కడినుంచి జాతీయ రహదారి వద్దకు వచ్చిన వారు మృతదేహంతో రాస్తారోకో చేశారు. దీంతో పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. డీఎస్పీ దక్షిణామూర్తి రాస్తారోకో ప్రాంతానికి వచ్చి సుమలత బంధువులతో మాట్లాడారు. పిల్లలకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.



ములుగులో మృతదేహంతో రాస్తారోకో చేస్తున్న బంధువులు

స్కూల్ బ్యాగులో రక్తపింజర

కేసముద్రం(మహబూబాబాద్ జిల్లా) : కేసముద్రం మండలం కోమటిపల్లి ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న అజ్మీరా అఖిల స్కూల్ బ్యాగులో రక్తపింజర ప్రత్యక్షమైంది. ఆ గ్రామ శివారు చంద్రుతండాకు చెందిన అఖిల ఇంటి వద్ద నుంచి బ్యాగుతో సహ ఆటోలో స్కూల్‌కు వచ్చింది. ప్రార్థన అనంతరం మొదటి పీరియడ్‌లో వాటర్ బాటిల్ కోసమని బ్యాగును తెరిచింది. బ్యాగులో పాము ఉండడాన్ని గమనించిన విద్యార్థిని భయంతో ఏడ్చుకుంటూ ఉపాధ్యాయుడికి తెలిపింది. వెంటనే ఇరుగుపొరుగు వచ్చి బ్యాగులోంచి పామును వెలికి తీసి చంపేశారు. సదరు పామును గమనించగా విషపూరితమైన రక్తపింజరగా గుర్తించారు. పాము విద్యార్థిని ఇంటివద్దనే బ్యాగులో చేరిందని తెలుస్తోంది. ఏ చిన్న పొరపాటు జరిగినా విద్యార్థి ప్రాణాలకు అపాయం జరిగేదని వాపోయారు.



విద్యార్థిని బ్యాగులోంచి వెలికి తీసిన రక్తపింజర

సెప్టెంబర్ 10న కేయూ దూరవిద్య డిగ్రీ ప్రవేశ అర్హత పరీక్ష

కాళోజీ జంక్షన్: కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని దూరవిద్య కేంద్రం అందిస్తున్న డిగ్రీ కోర్సులకు ప్రవేశ అర్హత పరీక్షను సెప్టెంబర్ 10న నిర్వహించనున్నట్లు కేయూ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ సీహెచ్ దినేష్‌కుమార్ తెలిపారు. ఏ విద్యార్హత లేకున్నా 2017- 6- 30 నాటికి 18 ఏళ్ళు నిండి ఉండాలన్నారు. దూరవిద్యలో డిగ్రీ చేయాలనుకునే ఆసక్తిగల వారు దరఖాస్తులను దూరవిద్య కేంద్రంలో, వివిధ జిల్లాల్లోని అధ్యయన కేంద్రాల్లో పొందాలన్నారు. దరఖాస్తులకు సెప్టెంబర్ 1 వరకు ఆఖరు తేదీ అని పేర్కొన్నారు.

ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

రవాణ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ■ నగరంలో హోరెత్తిన ఆటో డ్రైవర్ల బహిరంగ సభ



బహిరంగ సభకు హాజరయిన ఆటో డ్రైవర్లు, ఇన్‌సెట్లో మంత్రి మహేందర్‌రెడ్డి

వరంగల్ అర్బన్ స్పోర్ట్స్ : తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆటో కార్మికుల పాత్ర మరువ లేనిదని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రవాణ శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ ఆటో కార్మికుల సంక్షేమం కోసం రూ.52 కోట్ల ఆటో పన్ను రద్దు చేశారని గుర్తు చేస్తూ.. ఇళ్లు లేని ఆటో డ్రైవర్లకు డబుల్ బెడ్ రూంలు అందిస్తామన్నారు. ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా హన్మకొండలోని ఏనుగుల గడ్డ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన ఆటో డ్రైవర్ల బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బస్టాండ్లు, డిపోల సమీపంలో ఆటో స్టాండుల ఏర్పాటునకు కృషి చేస్తామని, ఆర్టీఏ, ఆర్టీసీ అధికారుల వేధింపులు ఆటోవాలాలకు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆటో కార్మికులు గౌరవప్రదంగా జీవనం కొనసాగిస్తూ వారి పిల్లలను డాక్టర్లుగా, ఐఏఎస్‌లుగా తీర్చి దిద్దడం అభినందనీయమన్నారు.

వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలకు భిన్నంగా ఆటో కార్మికులు తమ వంతు పాత్ర పోషించారన్నారు. ఆటో కార్మికుల కోసం తనవంతు సహాయసహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకూ ఆటో కార్మికుల వెంట ఉంటానని వారి కష్టసుఖాల్లో పాలుపంచకుంటానని హామీ ఇచ్చారు. ఆటో కార్మికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళతానని చెప్పారు. ఇన్సూరెన్స్ కంపెనీలతో మంత్రులు మాట్లాడి ఆటో డ్రైవర్లకు ఆటోలపైన ఇన్సూరెన్స్‌ను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆటో కార్మికులపై ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీల వేధింపులు మితిమీరుతున్నాయని త్వరలోనే వాటి భరతం పడతామని హెచ్చరించారు. ఆటో కార్మికులకు ఆసరాగా ఉండేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు అందించాలని సీఎంని కోరతామని తెలిపారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ ఆటో కార్మికుల బాధలు పోవాలంటే ప్రత్యేక కార్పొరేషన్ అవసరమన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆటో కార్మికుల పాత్ర మరువలేనిదన్నారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ ఆటో కార్మికులపై వడ్డీ వ్యాపారుల ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయన్నారు. ఆటో కార్మికులకు బ్యాంకుల ద్వారా ఆటోలు ఇప్పించేలా ప్రయత్నం చేస్తామన్నారు.

సభకు అధ్యక్షత వహించిన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ (టాడు) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గుడిమళ్ల రవికుమార్ మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమానికి రూ.1000 కోట్లతో కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఆటో రిక్షాలకు ఇన్సూరెన్స్‌పై 50 శాతం రాయితీని ప్రభుత్వం కల్పించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మంది ఆటోలపైనే జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రైవేటు ఫైనాన్స్‌ల దోపిడీని అరికట్టాలని, ఆటోలు సీజ్ చేయకుండా చూడాలని, ఆటోలను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వమే బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కోరారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలకు గురన ఆటో కార్మికుల వైద్యం కోసం విరాళాలు సేకరించి రూ.43వేలు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 11 అంశాలతో కూడిన డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

ఈ సందర్భంగా ఇటీవల సివిల్స్ ర్యాంక్ సాధించిన హసన్‌పర్తికి చెందిన ఆటో డ్రైవర్ చెన్నూరి రమణయ్య కుమారుడు రూపేష్‌ను మంత్రి మహేందర్ రెడ్డి సన్మానించారు. అదే విధంగా పెద్దమ్మగడ్డకు చెందిన ఆటో డ్రైవర్ సారంగపాణి కుమార్తె నవ్యను సన్మానించారు. 14 మంది ఉత్తమ ఆటో డ్రైవర్లకు వెయ్యి రూపాయల చొప్పున నగదు పారితోషకంతో పాటు జ్ఞాపికలు అందించి సన్మానించారు. వరంగల్ జిల్లాలో ఏకైక ఆటో డ్రైవర్ లక్ష్మిని కూడా మంత్రి సన్మానించారు.

కార్యక్రమంలో ఇంకా 'కుడా' చైర్మన్ మర్రి యాదవరెడ్డి, గొర్రెల పెంపకం దారుల సహకార సంస్థ చైర్మన్ కన్నెబోయిన రాజయ్య యాదవ్, రాష్ట్ర వికలాంగుల సంక్షేమ సంస్థ చైర్మన్ చాడ వాసుదేవారెడ్డి, కార్పొరేటర్లు వీరగంటి రవీందర్, జ్యోతి పరమేష్, టాడు యూనియన్ జిల్లా అధ్యక్షుడు మేకల రవీందర్, అర్బన్ జిల్లా ప్రధాన అధ్యక్షుడు మంద శ్రీధర్‌రెడ్డి, రూరల్ జిల్లా కార్యదర్శి గౌనిరాజు, రమేష్, చీకటికుమార్, ఈసంపల్లి సంజీవ, మడికొండ బాబు, కుమార్, రాజు, మంచాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





ఉత్తమ ఆటోడ్రైవర్లకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న దృశ్యం, సివిల్స్ సాధించిన రూపేష్‌ను అభినందిస్తున్న మంత్రి

కోర్టు కేసుతో సంబంధం లేదు

ఐఎన్‌టీయూసీ 327 యూనియన్ నేత ఇనుగాల శ్రీధర్




మాట్లాడుతున్న ఇనుగాల శ్రీధర్

రెవెన్యూ కాలనీ(హన్మకొండ): విలీనమైన ఉద్యోగుల కోర్టు కేసు విషయంలో కాంగ్రెస్ పార్టీకి, ఐఎన్‌టీయూసీకి ఎటువంటి సంబంధం లేదని ఆ కేసు ఎవరు వేశారో తమకు తెలియదని 327 యూనియన్ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ అన్నారు. హన్మకొండ నక్కలగుట్టలోని విద్యుత్ గెస్ట్ హౌస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ కావాలనే కొందరు తమ యూనియన్‌పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల విలీనం కోసం 327 ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించామని గుర్తు చేశారు. అలాంటి యూనియన్‌పై కావాలనే కొందరు పనిగట్టుకొని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఒక చానల్లో కోర్టు వేసింది కాంగ్రెస్ పార్టీ అని తప్పుడు ప్రచారం చేశారని ఆయన ఆరోపించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చేపట్టిన కార్యక్రమాలకు కాంగ్రెస్ నాయకులు వచ్చి మద్దతు తెలిపాయన్నారు. అలాంటి సంఘాలపై బురదజల్లే ప్రయత్నాలను మానుకోవాలన్నారు. కార్మికులను విచ్ఛిన్నం చేయాలనే కుట్రతోనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని కార్మిక సంఘాలు పనిగట్టుకొని ఆరోపణలు చేస్తున్నాయని అలాంటి ఆరోపణలు మానుకోవాలన్నారు.

ఐఎన్‌టీయూసీ అనుబంధ 327 యూనియన్ కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి కార్మికుల హక్కులను సాధించిందని గుర్తు చేశారు. జాతీయ అధ్యక్షుడు సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో కార్మిక హక్కులను సాధించామన్నారు. విలీనమైన ఉద్యోగుల పక్షాన నిలబడి వారి సమస్యలపై 327 యూనియన్ కృషి చేస్తోందని శ్రీధర్ తెలిపారు.

రీజనల్ సెన్సార్ బోర్డు మెంబర్‌గా దొంతు రమేష్



వరంగల్ అర్బన్ అగ్రికల్చర్: రీజనల్ సెన్సార్ బోర్డు మెంబర్‌గా దొంతు రమేష్ నియామకమయ్యారు. ఈ మేరకు భారత ప్రభుత్వ సమాచార ప్రసార శాఖ మంత్రిత్వ శాఖ కార్యదర్శి పీకే ఝా నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. సీనియర్ జర్నలిస్టు అయిన దొంతు రమేష్ ఉమ్మడి వరంగల్ జిల్లాకు సుపరిచితుడే. జర్నలిస్టు కోటాలో భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ ప్రాంతీయ సెన్సార్ బోర్డు అడ్వయిజరీ మెం బర్‌గా నియామకమయ్యారు. ఆయన ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 24 ఏళ్లుగా జర్నలిస్టుగా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన టీవీ 9 ఛానల్‌కు సీనియర్ ప్రిన్సిపల్ కరస్పాండెంట్‌గా వరంగల్ కేంద్రంగా పని చేస్తున్నారు. సెన్సార్ బోర్డు మెంబర్‌గా నియామకమైన ఆయన హైదరాబాద్ కేంద్రంగా తెలుగు సినిమాల సెన్సార్ విధానంలో పాల్గొంటారు.

విద్యుత్ ఉద్యోగుల మహాధర్నా

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల విలీనంపై హైకోర్టులో కేసు వేయడంపై నిరసన

ప్రధాన రహదారిపై రాస్తారోకో.. ర్యాలీ



విద్యుత్ భవన్ ఎదుట మహాధర్నాలో పాల్గొన్న ఉద్యోగులు

రెవెన్యూ కాలనీ(హన్మకొండ): విద్యుత్ సంస్థల్లో విలీనమైన ఉద్యోగుల అంశంపై హైకోర్టులో కొందరు రిట్ పిటిషన్ వేశారని ఆరోపిస్తూ మంగళవారం హన్మకొండ విద్యుత్ భవన్ ఎదుట విలీనమైన విద్యుత్ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. గంటపాటు రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించి అర్బన్ కలెక్టర్ ఆమ్రపాలి కాటాకు వినతిపత్రాన్ని అందించారు.

ఈ సందర్భంగా టీఆర్‌వీకేఎస్ ఎన్పీడీసీఎల్ అధ్యక్ష కార్యదర్శు లు ఉదయభాస్కర్, బండారి ప్రభాకర్, ప్రాం తీయ అధ్యక్షుడు గులామ్ రబ్బానీ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులను సుమారు 21 వేల మందిని విలీనం చేస్తూ నిర్ణయం తీసుకుందన్నారు. కొంత మంది బయటి వ్యక్తులు కొన్ని కార్మిక సంఘాల ముసుగులో హై కోర్టులో కేసు వేశారని ఆరోపించారు.

గత 25 సంవత్సరాలుగా సంస్థను నమ్ముకొని చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న ఉద్యోగులు రెగ్యులర్ అయిన సంతోషం కూడా లేకుండా చేశారని, నోటికి వచ్చిన ముద్దను లాక్కొనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మికుల పొట్టను కోర్టుల్లో కేసు వేసి అడ్డుకోవద్దన్నారు. 1104 యూనియన్ కంపెనీ సెక్రెటరీ ఎ.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కొంత మంది విలీనమైన ఉద్యోగుల నోటి కాడి ముద్దను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలాంటి చర్యలను పాల్పడవద్దన్నారు.

కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు తిరుపతిరెడ్డి, సామ్యానాయక్, విజేందర్ రెడ్డి, సుబ్రహ్మణ్యేశ్వర్‌రావు, విలీనమైన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా, విద్యుత్ భవన్ ఎదుట మహాధర్నా సందర్భంగా రెండు కార్మికుల సంఘాల నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణ సందర్భంగా ఒకరికొకరు నెట్టుకుంటుపోయారు. సుబేదారి పోలీసులు వచ్చి ఘర్షణ పడుతున్న కార్మిక సంఘాల నాయకుల ఘర్షణను సద్దుమనిగించారు.

నోటికాడ ముద్దను లాక్కొనే ప్రయత్నం

ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను విలీనం చేశారని కొందరు కావాలని కోర్టుల్లో కేసు వేసి నోటి కాడి ముద్దను లాక్కొనే ప్రయత్నం చేస్తున్నారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. అమరవీరుల స్థూపం వద్ద విద్యుత్ ఉద్యోగుల ధర్నాకు ఆయన సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా సుమారు 21 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను విలీనం చేశారన్నారు. విద్యుత్ ఉద్యోగుల జీవితాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ వెలుగులు నింపితే ఒక రాజకీయ పార్టీకి చెందిన నాయకులు కేసులు వేసి వారి జీవితాల్లో చీకటి నింపేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు.

ప్యూరిలైజేషన్ సర్వేను పరిశీలించిన ఆర్డీవో

బయ్యారం: మండంలోని ధర్మాపురం, రామచంద్రాపురం, గురిమెళ్ల రెవెన్యూ గ్రామాల పరిధిలో జరుగుతున్న ప్యూరిలైజేషన్ సర్వేను మంగళవారం మహబూబాబాద్ ఆర్డీవో భాస్కర్‌రావు పరిశీలించారు. ధర్మాపురం రెవెన్యూ గ్రామాన్ని సందర్శించిన ఆయన అక్కడ జరుగుతున్న సర్వేను నిశితంగా పరిశీలించారు. పహాణి, కాసాని, గ్రౌండ్ పొజిషన్‌లోని వివరాలను పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలు దొర్లకుండా నిష్పక్షపాతంగా సర్వేను నిర్వహించాలని ఆర్డీవో వీఆర్వోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామక్రిష్ణప్రసాద్, ఎంఆర్ఐ బాగిలాల్, సర్వేయర్ సంజీవ్ పాల్గొన్నారు.

పబ్లిక్ వాయిస్..

రోడ్డు పనులను వేగవంతం చేయాలి



దొమ్మటి శ్రీధర్, బొల్లెపల్లి గ్రామం

గూడూరు మండలం బొల్లెపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఆర్అండ్‌బీ రోడ్డు పనులను వేగవంతం చేయాలి. రెండు సంవత్సరాలుగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. బొల్లెపల్లిలో ఎస్సీకాలని నుంచి నల్లాల బావి వరకు నిర్మిస్తున్నా సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతుంది. దీంతో రహదారిపై రాకపోకలు ఇబ్బందిగా మారాయి. వర్షం పడితే రహదారి చిత్తడిగా మారి బురదమయంగా ఉండటంతో స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి పనులను వేగవంతం చేయాలి.

- గూడూరు రూరల్

హలో.. హలో..

మండల అధికారుల ఫోన్ నంబర్లు

గూడూరు తహసీల్దార్, రాజు-	7995074782
సీఐ, రమేష్ నాయక్-	9440795246
రేంజ్ అధికారి, రాజయ్య-	7382619307
ఎస్సై, రామరావు-	9440904643
ఎంపీడీవో, సురేందర్‌నాయక్-	7095514570
ఎంఈవో, భిక్షపతి-	9441933753
ఎస్టీవో, రఫి-	7995569695

- గూడూరు రూరల్

ఆస్పత్రి సమాచారం

మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ భీమ్‌సాగర్, ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్వర్‌లు అందుబాటులో ఉంటారు. వైద్యులు చంద్రశేఖర్, సురేందర్, ఈ. వెంకటేశ్వర్లు, బాలునాయక్, సాయిబాబా మానునాయక్, రాజ్‌కుమార్, మధుసూదన్‌రావు, వైదేహి, శిరీష్ కుమార్, వినీల్ రెడ్డిలు ప్రతీ రోజు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఓపీలో విధులు నిర్వహిస్తారు. గైనకాలజీ విభాగంలో డాక్టర్లు కవిత, పూర్ణిమ, వీరన్న, ప్రత్యేక నవజాతశిశువు కేంద్రంలో ప్రమోద్‌రెడ్డి, స్రవంతి, భవానిచక్రవర్తి, రేఖలు వైద్య సేవలందిస్తారు. బుధవారం డాక్టర్ రాజ్‌కుమార్ అందుబాటులో ఉంటారు.

- మహబూబాబాద్ క్రైం

ముద్ద అన్నంపై ఎంపీపీ అసంతృప్తి..

బయ్యారం : పిల్లలకు ముద్ద అన్నం వడ్డించడంపై బయ్యారం ఎంపీపీ గుగులోత్ జయశ్రీ అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం బయ్యారంలోని కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ఆమె తొలుత విద్యార్థినులకు ఇబ్బందికరంగా మారిన డ్రైయినేజీ కాలువను పరిశీలించారు. అనంతరం విద్యాలయంలో పిల్లలకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీపీ అన్నం ముద్దగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

రాజద్రోహం కేసు ఎత్తివేయాలంటూ ర్యాలీ..

● ఇఫ్టూ రాష్ట్ర నాయకుడు సీతారామయ్య



బయ్యారం : ఎన్డీ అజ్ఞాత రీజనల్ కార్యదర్శి మధు అలియాస్ ఆవునూరి నారాయణస్వామిపై టీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా మోపిన రాజద్రోహం, ఉపా కేసులను వెంటనే ఎత్తివేయాలంటూ ఇఫ్టు నాయకులు మంగళవారం బయ్యారంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్టూ రాష్ట్ర నాయకులు జె.సీతారామయ్య మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధికారం చేపట్టిన కాడి నుంచి ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న ఎన్డీనే టార్గెట్ చేస్తూ దాడులు నిర్వహిస్తుందన్నారు. పోడు సాగుదారులకు అండగా నిలిచిన నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలుపాలు చేసిన ప్రభుత్వం తాజాగా మధుపై రాజద్రోహం, ఉపా కేసులు నమోదు చేయడం విచారకరమన్నారు. కార్యక్రమంలో ఎన్డీ, ఇఫ్టు నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, బిల్లకంటి సూర్యం, ఏపూరి వీరభద్రం, జక్కుల యాకయ్య, తిరుమలేష్ పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం..

కార్పోరేట్ శక్తులకు తొత్తులుగా మారిన కేంద్రం కార్మిక హక్కులను కాలరాసేలా వ్యవహరిస్తుందని ఇఫ్టూ రాష్ట్ర నాయకులు సీతారామయ్య ఆరోపించారు. ఇఫ్టు మహబూబాబాద్ జిల్లా నిర్మాణ జనరల్ బాడీ సమావేశం మంగళవారం బయ్యారంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఇఫ్టు నాయకులు, కార్మికులు యాకయ్య, బలరాం, తిరుమలేష్, కవిత, రమాదేవి, వెంకన్న, బిక్షం పాల్గొన్నారు.

'షరతులు లేకుండా రుణాలివ్వాలి'

కురవి : వడ్డెర కులస్తులకు షరతుల్లేకుండా బ్యాంకురుణాలివ్వాలని తెలంగాణ వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షుడు పల్లపు రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కురవిలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 50ఏళ్లు దాటిన వడ్డెర కులస్తులకు పెన్షన్ ఇవ్వాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో కే. రాంబాబు, నగేష్, పల్లపు రవి, ఎల్లమ్మ, పద్మ, దుర్గ, ప్రవీన్, మక్కల వీరన్న పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

బయ్యారం : ఆగస్టు 1నుంచి 7వరకు జరిగే తల్లిపాల వారోత్సవాలు మంగళవారం బయ్యారం మండల వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణలో మంచి పౌష్టికాహారం తీసుకోవడం మూలంగా తల్లిబిడ్డ క్షేమంగా ఉంటారని తెలియపరిచారు.

బీసీ సంక్షేమ సంఘం మండల అడ్‌హక్ కమిటీ ఎన్నిక



పూల యాదగిరి

కొత్తగూడ : బీసీ సంక్షేమ సంఘం మండల అడ్‌హక్ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా పూల యాదగిరి, ముఖ్య సలహాదారులుగా సోల్తి సారయ్య, కొడెం మహేందర్, రాళ్ళబండి సత్యనారాయణ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా రాము, గూడూర్ రమణయ్య, కార్యనిర్వహక సభ్యులుగా గంగపురి భిక్షపతి, బిట్ల రామకృష్ణ, తుపాకుల పరశురామ్, బట్టు రమేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బీసీ సంక్షమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కోల జనార్ధాన్, శంతన్ రామరాజ్, పరికిపండ్ల అశోక్, వేముల వెంకన్న, మల్లయ్య, సుధాకర్, దానం వెంకన్న, ఏల్లెంగుల బాలకొమురు, గౌని కృష్ణ, చాపల శ్రీను, దేవుళ్లపల్లి రాజేష్, దామెర వీరాస్వామి, గోవర్ధన్, తాటి శ్రీనివాస్, నామోజు కృష్ణ పాల్గొన్నారు.

నాటిన మొక్కలను కాపాడాలి

ఆ బాధ్యత అందరిది : హరితహారం జిల్లా స్పెషలాఫీసర్ సుజాత

కురవి : మొక్కలతోనే మానవాళి మనుగడ ముడిపడిఉందని, నాటిన మొక్కలను బ్రతికించాల్సిన భాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని సూర్యపేట డీఎఫ్‌వో, హరితహారం జిల్లా స్పెషల్‌ఆఫీసర్ సుజాత అన్నారు. కురవిలో మంగళవారం ఎక్సైజ్, అటవీశాల ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో పాల్గొని చెరువుకట్టపై 350 ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణ చేపడుతున్న హరితహారం కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుంటున్నాయని అన్నారు. చెట్లు నాటితే వర్షాలు సకాలంలో కురుస్తాయని, మొక్కలను కాపాడాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, స్పెషల్ ఆఫీసర్ పురంధర్, ఎఫ్ఆర్వో సత్తయ్య, సెక్షన్ ఆఫీసర్ రాజయ్య, ఎక్సైజ్ ఎస్సై రాయబారపు రవికుమార్, పీసీ నర్సయ్య, ఫీల్డ్‌అసిస్టెంట్ రజిత, గౌడకులపెద్దలు రమణాకర్, బండారి రమేష్, వీరన్న పాల్గొన్నారు.

'విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి'

కొత్తగూడ : వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల భారీన పడకుండా ఉండాలంటే విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని హోమీయో పతిక్ మెడికల్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ అవార్డు గ్రహీత పరికిపండ్ల అశోక్ సూచించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి కొనకటి ప్రశాంత్, ఉపాధ్యాయులు బాల్య, బ్రహ్మచారి, వీరాస్వామి, రాకేష్‌శర్మ, జంపయ్య పాల్గొన్నారు.

'పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'



గంధంపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

బయ్యారం : ప్రస్తుత సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బయ్యారం ఎంపీపీ గుగులోత్ జయశ్రీ, గంధంపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి రాజేంద్రప్రసాద్ సూచించారు. మంగళవారం మండలంలోని గంధంపల్లి గ్రామంలో డెంగ్యూ నివారణ ర్యాలీ నిర్వహించారు. ఇంటి ఆవాస ప్రాంతాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా మురికికుంటల్లో ఎప్పటికప్పుడు కిరోసిన్, బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌తో పాటు వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

'పథకాల ప్రచారానికి విద్యార్థి గులాబీ దండు'



సమావేశంలో మాట్లాడుతున్న సురేష్ గౌడ్

కురవి: టీఆర్ఎస్వీ సభ్యత్వ స్వీకరణకు విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని, బంగారు తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యార్థులు పూర్తిగా భాగస్వామ్యం కావాలని టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రడం సురేషగౌడ్ అన్నారు. కురవిలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు డోర్నకల్ నియోజక వర్గంలో 5వేల మందితో గులాబీ విద్యార్థి దండును ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో సంఘ జిల్లా కో ఆర్డినేటర్ గుగులోత్ రవి, రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ నాయక్, మేక మహిపాల్‌రెడ్డి, ఉపేందర్, టీఆర్ఎస్ నాయకులు చంద్యానాయక్, గాడిపెల్లి రాములు పాల్గొన్నారు.

'రైతులను విస్మరిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం'

బయ్యారం : టీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించేలా పాలన కొనసాగిస్తుందని కాంగ్రెస్ అనుబంధ కిసాన్‌ఖేత్ మజ్దూర్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న విమర్శించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ రైతు వడ్డీలకే సరిపోయిందని ఆరోపించారు.

రామకృష్ణారెడ్డి ఎంపిక..

అనంతరం బయ్యారంకు చెందిన కొయగూరి రామక్రిష్ణారెడ్డిని కిసాన్‌ఖేత్ మజ్దూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కంబాల ముసలయ్య, కొవ్వూరి దామోదర్‌రెడ్డి, ఉప్పలపాటి బాబురావు, చల్లా క్రిష్ణ, లక్ష్మీ, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా కిసాన్‌ఖేత్ మజ్దూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎంపిక చేయడం పట్ల కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి బలరామ్‌నాయక్‌లకు రామక్రిష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

బయ్యారం అంబులెన్స్ సిబ్బందికి అవార్డులు



అవార్డు అందుకుంటున్న ఈఎంటీలు నరేష్, పఠాన్

బయ్యారం : అత్యవసర సమయాల్లో రోగులకు ఉత్తమ సేవలందించే బయ్యారం 108అంబులెన్స్ సిబ్బందికి అరుదైన గౌరవం దక్కింది. జీవీకే, ఈఎంఆర్ఐ సంస్థ 108 పేర రాష్ట్ర వ్యాప్తంగా వైద్య సేవలందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇటీవల జిల్లా వ్యాప్తంగా సంస్థ నిర్వహించిన సర్వేలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన బయ్యారం అంబులెన్స్‌ను బెస్ట్ ఫర్మాన్స్ అవార్డుకు ఎంపిక చేశారు. బయ్యారంలో ఈఎంటీలుగా పనిచేస్తున్న వేమిశెట్టి నరేష్, పటాన్‌లకు మంగళవారం వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో అవార్డులిచ్చి సత్కరించారు. సంస్థ ఆర్ఎం కలీద్, ఈఎంఈ సామ్రాట్ చేతుల మీదిగా ఈఎంటీలకు ఈ అవార్డులను బహుకరించారు.

కురవి పోలీస్‌స్టేషన్ పరిధిలో సైన్ బోర్డులు

కురవి : కురవి పోలీస్‌స్టేషన్ పరిధిలో సైన్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు కురవి ఎస్సై అశోక్ తెలిపారు. కురవి పోలీస్‌స్టేషన్ ఎదురుగా మంగళవారం బోర్డును అమర్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కురవి పీఎస్ పరిధి ఇల్లందు రోడ్, బంగ్లారోడ్, మహబుబాబాద్ రోడ్ సహా ఐదు స్థలాల్లో సైన్‌బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఓడీఎఫ్ లక్ష్యం కనుమరుగు

నత్తనడకన మరుగుదొడ్ల నిర్మాణం





గడువు ముంచుకొస్తున్నా అధికారులను వదలని మొద్దునిద్ర • ఆగస్టు 10లోగా పనులు పూర్తవడం కష్టమే..

బిల్లుల మంజూరులో జాప్యంతో పలుచోట్ల అర్ధాంతరంగా నిలిచిన నిర్మాణాలు

ఒకటికి, రెండుకు ఆరుబయటికి వెళ్లే పరిస్థితులు ఎక్కడో కుగ్రామాల్లో కాదు.. నగరాలు, పట్టణాల్లోనూ నేటికీ కనిపిస్తున్నాయి.. వాస్తవానికి ప్రజల ఆలోచనా ధోరణిలో మార్పు వస్తేనే ఎక్కడపడితే అక్కడ మల,మూత్ర విసర్జన జరగదు. అంతేకాదు నగరాల్లోని ప్రధాన కూడళ్లలో మరిన్ని సులభ్ కాంప్లెక్సుల నిర్మాణం జరగాలి. ప్రధానంగా ప్రతీ ఇంట్లో ఒక మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండాలి.. అప్పుడే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన విధంగా 2018 అక్టోబర్ 2 నాటికి స్వచ్ఛ తెలంగాణ సాధించుకోగలం. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ పథకాల్లో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నగరాలు, పట్టణాలు, నగర పంచాయతీలు, గ్రామ పంచాయతీల్లో బహిరంగ మలమూత్ర విసర్జన రహిత(ఓడీఎఫ్) స్కీంను అమలుచేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ పథకంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ పరిస్థితిపై పరిశీలనాత్మక కథనం.



నర్సంపేట టీఆర్ఎస్ కాలనీలో పూర్తయిన సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం

MAHABUBABAD

నత్తనడకన మరుగుదొడ్ల నిర్మాణ పనులు



మహబూబాబాద్‌లో మరుగుదొడ్ల నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, జేసీ, ఆర్డీవో(ఫైల్)

ఆంధ్రజ్యోతి, మహబూబాబాద్

మానుకోట జిల్లాలోని ఏకైక మున్సిపాల్టీతో పాటు 231 గ్రామపంచాయతీల్లో మరుగుదొడ్ల నిర్మాణాలపై అధికార యంత్రాంగం దృష్టిసారించింది. ఓడీఎఫ్ పథకంలో భాగంగా జిల్లాలో మరుగుదొడ్లు నిర్మిస్తున్నప్పటికి వేగవంతంగా కొనసాగక బిల్లుల చెల్లింపుల జాప్యమో లేకా అధికారుల నిర్లక్షమో.... ఇతరత్రా కారణలతో నత్తనడకన పనులు సాగుతున్నాయి. దీంతో మరుగుదొడ్ల నిర్మాణంలో వెనుకబడిందని చెప్పవచ్చు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ అప్రమత్తం చేస్తున్నారు. ఇటీవల సమీక్షలో కలెక్టర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లాలో 57,795 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరీ కాగా అందులో కేవలం 19,811 మాత్రమే నిర్మాణాలు పూర్తికాగా, 14796 మరుగుదొడ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. ఇంకా 23,658 మరుగుదొడ్లను ప్రారంభించాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. మానుకోట పట్టణంలో 2905 గృహాలకు మరుగుదొడ్లు లేవని అధికారులు గుర్తించారు. వారందరు నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు చేపడుతున్నారు. అందులో ఇప్పటికే 1249 పూర్తి అయ్యాయి. 983 బెసిమెంట్, ఓడల స్టేజీ వరకు నిర్మాణాలు జరిగి, మొదటి దఫా బిల్లులు అందాయి. ఇక మిగిలిన 711 మరుగుదొడ్ల నిర్మాణాలు కూడా మొదలు పెట్టారు.

ఓడీఎఫ్ అంటే..



వరంగల్ సిటీ : ఓడీఎఫ్ అంటే ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ(బహిరంగ మల, మూత్ర విసర్జనరహితం) అని అర్థం. 'స్వచ్ఛభారత్' సాకారానికి కృషిచేసేందుకు 2015లో కేంద్ర ప్రభుత్వం ఓడీఎఫ్ పథకాన్ని ప్రారంభించింది. అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన 'స్వచ్ఛభారత్' కార్యక్రమంలో భాగంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలనేది ఈ పథకం ముఖ్య ఉద్దేశం. బహిరంగ మల, మూత్ర విసర్జన ద్వారా ప్రజారోగ్యానికి హాని కలుగుతుంది. ఈ కారణంతో ముఖ్యంగా ఐదేళ్లలోపు చిన్నారులు వివిధ వ్యాధుల బారినపడి మృతి చెందుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది.. సెప్టిక్ ట్యాంక్ లేని మరుగుదొడ్ల మురుగు నేరుగా డ్రైనేజీల్లో కలువడం వల్ల పర్యావరణ పరిరక్షణకు భంగం కలుగుతుంటుంది. ఈ సమస్యను నివారించడమే ఓడీఎఫ్ కీలక లక్ష్యం. ఈ పథకం అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నాయి. రాష్ట్రంలో పురపాలక శాఖ స్కీంను పర్యవేక్షిస్తుంది. కేంద్ర సహకారంతో మొత్తంగా వ్యక్తిగత మరుగుదొడ్డికి రెండు దశల్లో మొత్తం రూ.12 వేలను అందిస్తారు. ఆగస్టు 10 నాటికి రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లు, మునిసిపాలిటీలతో ఓడీఎఫ్ లక్ష్యాలు పూర్తి చేయాలని మంత్రి కేటీఆర్ ఆదేశించారు. ఆగస్టు 15న ఓడీఎఫ్ నగరాల ప్రకటన జరుగనుంది.

JAYASHANKAR

ఇంకా ఆరు బయటకే...!



భూపాలపల్లిలో పూర్తికాని మరుగుదొడ్డి

భూపాలపల్లి టౌన్ (జయశంకర్ జిల్లా)

ఓడీఎఫ్ లక్ష్యానికి దూరంగా నిలుస్తోంది భూపాలపల్లి నగరపంచాయతీ. దీని పరిధిలో 20వార్డులు ఉండగా 32కాలనీలు ఉన్నాయి. ఓడీఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు ఆదేశాలు జారీ చేయగా అన్ని కాలనీల నుంచి మొత్తంగా 1687దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఇందులో 1636మాత్రమే నగరపంచాయతీ కమిషనర్ మంజూరు చేశారు. ఇంకా 12మంది అసలే మొదలు పెట్టలేదు. మొత్తంగా 461 మరుగుదొడ్లు పూర్తి కావాల్సి ఉంది. అయితే బిల్లుల విషయంలోను ఇబ్బందులు తప్పడం లేదు. జియోట్యాగింగ్ ద్వారా మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నప్పటికీ కొందరికి రూ.6వేల వరకే బిల్లులు వచ్చినట్లు లబ్ధిదారులు పేర్కొంటున్నారు.

3600 మరుగుదొడ్ల నిర్మాణ పరిస్థితి ఏంటీ..?

భూపాలపల్లి నగరపంచాయతీ పరిధిలో సాధారణ జనాభా కలిగిన ఇళ్లలో ఇంకా 3600మంది మరుగుదొడ్లు నిర్మించుకోవాల్సి ఉందని సిబ్బంది అంచనా. ఇవి ఎక్కువగా నగరపంచాయతీ పరిధిలోని హనుమాన్‌నగర్, శాంతినగర్, కాకతీయకాలనీ, ఆకుదారివాడ, సెగ్గంపల్లి, గడ్డిగానిపల్లి, కాశీంపల్లి, జంగేడు,పుల్లూరిరామయ్యపల్లి, కుందూరుపల్లి, మహబూబ్‌పల్లి, రాజీవ్‌నగర్, వేశాలపల్లి తదితర కాలనీలు ఉన్నాయి.

భూపాలపల్లి నగర పంచాయతీలో మరుగుదొడ్ల నిర్మాణం ఇలా..

జనాభా :	59,752
ఇళ్లు:	14,260
ఓడీఎఫ్ ద్వారా మంజూరైన మరుగుదొడ్లు :	1636
నిర్మాణం పూర్తయినవి:	1072
బేస్‌మెంట్ దశలో ఉన్నవి:	308
ముగ్గుపోసి వదిలేసినవి:	141
పనులు మొదలుకానివి:	108
శానిటరీ మరుగుదొడ్లు:	7

15 రోజుల్లో నిర్మాణ పనులు పూర్తిచేయిస్తాం

మంజూరైన మరుగుదొడ్లలో పూర్తి కాని వాటిని 15 రోజుల్లో పూర్తి చేస్తాం. ఇప్పటివరకు పనులు ప్రారంభించని వారితో మాట్లాడి వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కాంట్రాక్టర్‌కు అప్పగిస్తాం. ఈ క్రమంలో మిగిలిన మరుగుదొడ్లు పూర్తి చేస్తాం.

- రవీందర్, నగరపంచాయతీ కమిషనర్, భూపాలపల్లి

JANAGAON

గడువులోగా ఓడీఎఫ్ పట్టణం అనుమానమే ?



బిల్లులందక అసంపూర్తిగా ఆగిపోయిన మరుగుదొడ్డి నిర్మాణ పనులు

ఆంధ్రజ్యోతి, జనగామ

"ఈనెల 15లోగా జనగామ మునిసిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండేలా చర్యలు తీసుకోవాలి" అని ఇటీవల మునిసిపల్ శాఖ సమీక్ష సమావేశంలో మంత్రి కేటీఆర్ జిల్లా అధికారులకు సూచించారు. అయితే పథకం అమలు నత్తనడకన సాగుతోంది. ఇప్పటివరకు మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.2.26 కోట్లు ఖర్చు చేశారు. ఇప్పటికే 300 మంది లబ్ధిదారులు మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. మిగితా చోట్లలో పనులు జరిగినా.. బిల్లులు మంజూరు కాలేదు. ఓడీఎఫ్ లక్ష్యంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేసేందుకు మరో 20 రోజుల గడువే ఉంది. దీంతో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం నెరవేరుతుందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరుగుదొడ్ల నిర్మాణ పనుల పర్యవేక్షణ బాధ్యతలను జనగామ మునిసిపాలిటీ పరిధిలో వార్డు కౌన్సిలర్లకు అప్పగించారు. ఈ క్రమంలో పాత వాటినే కొత్తగా నిర్మించినట్లుగా చూపించి, కొందరు కౌన్సిలర్లు నిధులు గుటుక్కు అనిపించారనే ఆరోపణలు ఉన్నాయి.

7 నెలలుగా పడకేసిన పథకం..

వాస్తవానికి గత ఏడు నెలలుగా జనగామ పురపాలిక పరిధిలో మరుగుదొడ్ల నిర్మాణ పథకం అమలు పడకేసింది. ఇప్పటికే మరుగుదొడ్డి కట్టుకున్న వారికే అందని బిల్లులు.. తమకు మాత్రం తొందరగా ఎలా వస్తాయి? అనే ప్రశ్న ఎదురవడంతో ఇతరులు ఓడీఎఫ్‌ను సద్వినియోగం చేసుకునేందుకు ముందుకు రావడం లేదు. ఈనేపథ్యంలో జనగామలోని పలు వార్డుల్లో నేటికీ మరుగుదొడ్ల నుంచి నేరుగా కాల్వల్లోకి మలాన్ని వదిలే పరిస్థితులే కొనసాగుతున్నాయి. పట్టణంలో మొత్తం 28 వార్డుల్లో పలుచోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. కాగా, 14 మంది అధికారులను ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి ఈ నెల 30లోగా 7 వార్డులను ఓడీఎఫ్‌లుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తామని జనగామ మునిసిపల్ కమిషనర్ ఈశ్వరయ్య తెలిపారు.

WARANGAL URBAN

14,063 మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి



వ్యక్తిగత మరుగుదొడ్డి

వరంగల్ సిటీ (వరంగల్ అర్బన్ జిల్లా)

వరంగల్ మహానగరాన్ని బహిరంగ మల, మూత్ర విసర్జన లేని నగరంగా ఆగస్టు 10 నాటికి మార్చేందుకు బల్దియా కృషి చేస్తోంది. ఫిబ్రవరి మాసానికే లక్ష్యాలు పూర్తి కావాల్సి ఉండగా బల్దియా చేధించలేకపోయింది. అంతే కాదు ఉగాదికి విధించుకున్న మరో టార్గెట్‌ను కూడా పూర్తి చేయలేకపోయింది. బల్దియా వైఫల్యంపై మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. రెండు సార్లు హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆగస్టు 10 నాటికి చివరి డెడ్‌లైన్‌గా విధించారు. అంతే కాదు ఓడీఎఫ్ లక్ష్యాలు పూర్తి చేయని పక్షంలో మహానగరానికి అభివృద్ధి నిధులు నిలిపివేస్తామని స్పష్టం చేశారు. దీంతో బల్దియా అధికారులు మళ్లీ ఓడీఎఫ్ లక్ష్యాల పూర్తికి కసరత్తు చేసి ఆ మేరకు నిర్మాణాలను పూర్తి చేసే దిశగా సాగుతున్నారు.

17,824 దరఖాస్తులు..

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం 17824 దరఖాస్తులు వచ్చాయి. వీటిల్లో ఇప్పటికి 14063 మరుగుదొడ్ల నిర్మాణాలు జరిగాయి. ఇంకా 3761వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు జరగాల్సి ఉంది. 50 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు రూ.5 లక్షల నామినేషన్ పనుల నజరానాను ఇటీవలే మేయర్ నన్నపునేని నరేందర్ ప్రకటించారు. దీంతో కాంట్రాక్టర్లు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల వేగాన్ని పెంచారు. ఈ నెల 28వ తేదీ నుంచి మూడు రోజుల వ్యవధిలో నాలుగు వేల వరకు నిర్మాణాలు జరగడమే ఇందుకు నిదర్శనం.

ఇన్‌సానిటరీ టాయిలెట్లే సవాల్

ఇక ఇన్‌సానిటరీ టాయిలెట్లు ఆరు వేలకు పైగానే ఉన్నాయి. వీటన్నింటికి బల్దియా అధికారులు నోటీసులు జారీ చేశారు. ఓడీఎఫ్‌గా వరంగల్ ప్రకటితం కావాలంటే ఇన్‌సానిటరీ లక్ష్యాలు కూడా పూర్తవ్వాల్సి ఉంది. ఈ దశలో వ్యక్తిగత మరుగుదొడ్ల కంటే ఇన్‌సానిటరీ లక్ష్యాలే బల్దియాకు సవాల్‌గా మారాయి. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల లక్ష్యం పూర్తి అయినా వరంగల్ నగరం ఓడీఎఫ్‌గా ప్రకటితం అయ్యే అవకాశం లేదు. ఇన్‌సానిటరీ లక్ష్యాలు కూడా పూర్తవ్వాల్సి ఉంది. నోటీసులు జారీ చేసినా కొందరు యజమానులు స్పందించడం లేదు. ఈ క్రమంలో వీరిపై కఠిన చర్యలకు బల్దియా సిద్ధమవుతోంది. విద్యుత్, నీటి సరఫరా కూడా బంద్ చేస్తామని ఇప్పటికే ప్రకటించిన క్రమంలో ఆ దిశగా చర్యలకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ఎలాగైనా లక్ష్యాలు సాధించి మంత్రి కేటీఆర్ దృష్టిలో ఉన్న అసంతృప్తిని చెరిపివేయాలనే సంకల్పంతో మేయర్ నన్నపునేని నరేందర్, కమిషనర్ శృతి ఓఝాలు నిర్మాణాల లక్ష్యాల పూర్తికి కృషి చేస్తున్నారు.

లక్ష్యం ఛేదించిన నర్సంపేట

నర్సంపేట(వరంగల్ రూరల్ జిల్లా)

వరంగల్ రూరల్ జిల్లాలోని నర్సంపేట(నగర పంచాయతీ) ఓడీఎఫ్ దిశగా అడుగులు వేస్తోంది. వందశాతం పూర్తయిన మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బృందాలు పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపడంతో కేంద్ర ప్రభుత్వం నర్సంపేటను ఓడీఎఫ్ సిటీగా ప్రకటించింది. వచ్చే ఆగస్టు 15న ఓడీఎఫ్ సర్టిఫికెట్‌ను నగర పంచాయతీ కమిషనర్, చైర్మన్‌లకు అందజేయనుంది. జిల్లాలోని 14మండలాల్లో 279గ్రామపంచాయతీలు, నర్సంపేట, పరకాలలో నగర పంచాయతీలు ఉన్నాయి. ఇందులో 172 పంచాయతీలో పాటు నర్సంపేట, పరకాల నగర పంచాయతీలకు 29500 వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో నర్సంపేట పట్టణానికి 1516 మరుగుదొడ్లను కేటాయించింది. మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణాలు వెంటవెంటనే పూర్తి చేయించడానికి జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్‌తో పాటు డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి, ఇతర అధికారులు, నర్సంపేట కమిషనర్‌తో కలిసి గ్రామసభలు నిర్వహించి ప్రజలను చైతన్య పర్చారు. నిర్మానాలు సకాలంలో పూర్తిచేయించారు.



బహిరంగ మలవిసర్జనకు పాల్పడితే రూ.500జరిమాన అని గోడపై రాయించిన పేయింటింగ్ దృశ్యం

77 దరఖాస్తుల తిరస్కరణ

నర్సంపేటకు మరుగుదొడ్లు మంజూరైన విషయం తెలుసుకున్న పట్టణంలోని 20వార్డులకు చెందిన 1728మంది మరుగుదొడ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. వీటిలో మరుగుదొడ్లు ఉండి మళ్లీ దరఖాస్తు చేసుకున్న 77మంది దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. మిగిలిన 1516మరుగుదొడ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసి నర్సంపేట ఓడీఎఫ్‌గా ఎంపిక కావడానికి నగర పంచాయతీ కమిషనర్ మల్లికార్జునస్వామి కృషి చేశారు.

WARANGAL RURAL

పనుల ఊసే లేదు

